## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట బుధవారం 23 జులై 2025 పేజీలు : 8 వెల : 5.00


## భర్త నుంచి విడాకులు కోరిన మహిళ..భరణంపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం...



భర్త నుంచి విడాకులు కోరిన ఒక మహిళ భరణంగా భర్త నుంచి రూ. 12 కోట్లు, ముంబయిలో ఇల్లు, 'బీఎండబ్ల్యూ' కారు కావాలని అడగడంతో సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.కేసును విచారించిన సీజేఐ జస్టిస్ గవాయ్ మహిళ డిమాండ్‌ను విని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివి, సొంతంగా సంపాదించుకునే సామర్థ్యం ఉన్నప్పటికీ ఇంత పెద్ద మొత్తంలో భరణం అడగడంపై సరికాదని సీజేఐ సదరు మహిళకు సూచించారు. వివాహం అయ్యి 18 నెలలు మాత్రమే అయ్యాయని అప్పుడే విడాకులు తీసుకునే వారు 'బీఎండబ్ల్యూ' కారు కావాలని కోరడం ఏంటని ప్రశ్నించారు. ఎందుకు మీరు ఉద్యోగం చేసి అవన్నీ సంపాదించుకోకూడదని మహిళను అడిగారు.దానికి ఆమె బదులిస్తూ..తన భర్త ధనవంతుడని తాను మానసిక సమస్యలతో బాధ పడుతున్నందుకు అతడే తనకు విడాకులు ఇవ్వడానికి నిర్ణయించుకున్నాడని తెలిపింది. వైద్యం కోసం ఖర్చు ఎక్కువ అవుతుందనే కారణంతోనే భరణం అడుగుతున్నట్లు వివరించింది. తన బిడ్డను కూడా తనకు ఇవ్వట్లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త ఉద్యోగాన్ని వదులుకోవాలని సూచించడంతో గతంలో ఉద్యోగం మానేశానని పేర్కొంది. వాదనలు విన్న సీజేఐ.. భరణంగా భర్త నుంచి ముంబయిలో ఇల్లు, రూ. 4 కోట్ల నగదు ఇప్పిస్తామని.. బెంగళూరు, హైదరాబాద్, పుణె వంటి నగరాల్లో ఐటీ ఉద్యోగం చేసుకోవాలని మహిళకు సూచించారు. కేసుపై ఆర్డర్‌ను రిజర్వ్ చేశారు.

## తెలంగాణలో అతి భారీ వర్షాలు

తెలంగాణలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్నాయి. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా అంచనాల ప్రకారం, రాష్ట్రంలో రాబోయే రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ , కొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ కూడా జారీ చేసింది.ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబాబాద్ జిల్లాలకు అతి భారీ వర్షాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.ఇంకా, జగిత్యాల, జనగాం, కామారెడ్డి, కరీంనగర్, ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నల్గొండ, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, సిరిసిల్ల, సంగారెడ్డి, సిద్ధిపేట, హనుమకొండ, యాదాద్రి జిల్లాలకు కూడా ఎల్లో అలర్ట్ ప్రకటించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు తగిన సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, సూచిస్తున్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


## మా సంతోషి కాలనీలో నూతనంగా చిల్డ్రన్ పార్క్ ప్రారంభం



**మల్కాజ్గిరి జిల్లా జూలై 22 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి 133 డివిజన్ మచ్చ బొల్లారం పరిధిలోని మా సంతోషి కాలనీలో నూతనంగా అభివృద్ధి చేసిన చిల్డ్రన్ పార్క్ ఘనంగా ప్రారంభమైంది. ఈ పార్క్‌ను కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్వయంగా నిధులు సమకూర్చి అభివృద్ధి చేయడం విశేషం. పిల్లలకు సరదాగా ఆడుకునేందుకు అనేక ఆట వస్తువులు సీసా, జులా, స్లైడ్స్, తదితర రేక్రియేషనల్ ఎక్విప్‌మెంట్లతో ఈ పార్క్‌ను అందంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి. ప్రసాద్ మాట్లాడుతూ,ఇల్లు పిల్లలకు కాదు, వాతావరణమే పిల్లల్ని ఎదగనిచ్చే మైదానం కావాలి. అందుకే మా స్వంత నిధులతో ఈ పార్క్ అభివృద్ధి చేశాం" అని తెలిపారు.పాల్గొన్న సంఘ సభ్యులు విజయ్ కుమార్, ధర్మేశ్, మురళీధర్ రావు, జగదీష్ రావు, నవీన్ యాదవ్, రాహుల్, డా. మోయినుద్దీన్, శివకుమార్, చంద్రశేఖర్, ఉషారాణి, సునంద, కవిత, పద్మావతి తదితరులు చురుకుగా పాల్గొన్నారు.ఈ గొప్ప ప్రయత్నానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు." అని అభినందించారు.ఈ పార్క్ ప్రారంభంతో కాలనీలోని పిల్లలు, పెద్దలు అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

## బనకచర్ల కడితే తెలంగాణా ఎడారే



**-కె యు ఇంచార్జ్ డా.జట్టి రాజెందర్...**

**కె యు జులై 22(మనవార్త ప్రతినిధి):**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ పూర్తయితే తెలంగాణ ఎడారే అని కేయూ బీఆర్ఎస్వీ ఇంచార్జి జట్టి రాజేందర్ అన్నారు.కాకతీయ యూనివర్సిటీ ఇంగ్లీష్ మరియు ఫార్మసీ విభాగాల్లో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ కట్టడం వల్ల తెలంగాణకు జరిగే నష్టంపై ఆవగాహన కల్పించారు. వరద జలాల్లో తెలంగాణ వాటా తేల్చకుండా,తెలంగాణ ప్రాజెక్ట్ లకు అనుమతులు ఇవ్వకుండా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఒత్తిడితో కేంద్రం బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతులు ఇచ్చే కుట్ర చేస్తుందని,చంద్రబాబు రేవంత్ రెడ్డి ల లోపాయకారి ఒప్పందంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకరిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.అందులో భాగంగానే తెలంగాణ రైతాంగం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న కూడా రెండేళ్ల నుండి కాళేశ్వరం ప్రాజెక్టు ను ఎండబెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు రాష్ట్ర నాయకులు కందికొండ తిరుపతి మరియు కే యు నాయకులు పస్తం అనిల్, సురేష్ వినయ్ రాజేష్ ప్రభు నిఖిల్.మరియు ఫార్మసీ,ఇంగ్లీష్ విభాగాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించండి



**-మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్..**

**హసన్ పర్తి జులై 22(మనవార్త ప్రతినిధి):**స్థానిక ఎంపీడీవో సమావేశ గదిలో హసన్పర్తి మండలం పాఠశాల కు చెందిన ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేయాలని,విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను ఎఫ్ ఎల్ ఎన్ మిషన్ ద్వారా సాధించాలని,తరగతి గదిలో విద్యార్థులను ఆకర్షించేలా విద్యాబోధన జరగాలని పాఠ్యప్రణాళిక మరియు టి ఎల్ ఎం ద్వారా పాఠ్యాంశాలు బోధించాలని,మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మెనూ ప్రతి పాఠశాలలో అమలు చేయాలని,ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యను పెంచిన ప్రధానోపాధ్యాయులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పుల్ల సంపత్,రమాదేవి, రవికుమార్,ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## ఆత్మనిర్భరతకు మరో పేరు-ఇల్లంతకుంట మహిళా సమాఖ్య



**-జాతీయ స్థాయిలో అవార్డు గెలిచిన మహిళల సంఘాన్ని అభినందించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**ఇల్లంతకుంట జూలై 22 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మహిళా సమాఖ్య దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని,ఆత్మనిర్భర మహిళా ఉద్యమానికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచిందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రశంసించారు.మంగళవారం మండల కేంద్రంలోని నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబురం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఇల్లంతకుంట మండల మహిళా సమాఖ్య జాతీయ స్థాయిలో (ఆత్మ నిర్భర్ సంఘటన్) అవార్డు గెలుచుకోవడం గర్వకారణమన్నారు.బ్యాంకు లింకేజీలు,స్త్రీనిధి రుణాలు పొందుతూ వ్యాపారరంగంలో రాణిస్తున్న మహిళలు రాష్ట్రానికి ఆదర్శమవుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక స్వావలంబన కోసం వడ్డీలేని రుణాలు,రేషన్ కార్డులు,ఇళ్లను మహిళల పేర్లపై మంజూరు చేస్తోందని తెలిపారు. సోలార్ ప్లాంట్లు,రైస్ మిల్లులు,పెట్రోల్ బంక్‌లు,బస్సులు వంటి వ్యాపారాల నిర్వహణతో మహిళలు స్వయం ఉపాధిలో నిలుస్తున్నారని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు,డీఆర్డీవో శేషాద్రి,ఇల్లంతకుంట తహసీల్దార్ ఎంపీ ఫారుఖ్,మండల అభివృద్ధి అధికారి వై.శశికళ,ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మండల పరిషత్ మాజీ అధ్యక్షులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి,గుడిసె అయిలయ్య యాదవ్,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి,పార్టీ నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి,పాశం రాజేందర్ రెడ్డి,ఎనగందుల ప్రసాద్,టీ.వీరేశం,ఆకుల సత్యం,సురేందర్ రెడ్డి,సత్యారెడ్డి,కె.నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యలు తెలుసుకునేందుకు సైన్ లాంగ్వేజీలో శిక్షణ

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి...**



కరీంనగర్ జిల్లా దివ్యాంగుల సమస్యల్ని, భావాన్ని అర్థం చేసుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు సైన్ లాంగ్వేజి ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల శిక్షణ కేంద్రం పరిధిలోని కలెక్టరేట్ లో గల ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో అధికారులకు "బేసిక్ ఇండియన్ సైన్ లాంగ్వేజి" శిక్షణను మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సమస్యల్ని, వారి భావాన్ని సరిగ్గా అర్థం చేసుకునేందుకు సైన్ లాంగ్వేజి ఉపకరిస్తుందని అన్నారు. అందుకే జిల్లా జిల్లాలో మొదటగా జిల్లా స్థాయి అధికారులకు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఏడు రోజులపాటు సాగే ఈ శిక్షణ రోజుకు రెండు విడతలుగా ఉంటుందని అన్నారు. తదుపరి అన్ని పాఠశాలలు, భవిత కేంద్రాల సిబ్బందికి, ఆరోగ్యశాఖ అధికారులకు సైన్ లాంగ్వేజి శిక్షణ ఇస్తామని అన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం కల్పించిన అన్ని సౌకర్యాలు, ప్రయోజనాలను వారికి చెందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులపై ఉందని అన్నారు. సైన్ లాంగ్వేజి నేర్చుకొని వారి విన్నపాలను సరిగ్గా అర్థం చేసుకోవచ్చని, తద్వారా వారి సమస్యలను పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ అంధుల ఆశ్రమ పాఠశాల, ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, భవిత కేంద్రాలను అధికారులు సందర్శించాలని అన్నారు. నేర్చుకున్న సైన్ లాంగ్వేజితో అక్కడి పిల్లలతో సంభాషించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రం కోఆర్డినేటర్ రాంబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మరణ శిక్ష నుంచి తప్పించుకున్న నిమిష..!

# త్వరలో విడుదల..?




హత్య కేసులో యెమెన్‌లో మరణశిక్ష ఎదుర్కొంటున్న కేరళ నర్సు నిమిష ప్రియ శిక్ష రద్దు చేశారు. ఈ విషయాన్ని క్రైస్తవ మత ప్రచారకుడు, గ్లోబల్ పీస్ ఇనిషియేటివ్ వ్యవస్థాపకుడు డాక్టర్ కె.ఎ.పాల్ ప్రకటించారు. యెమెన్ రాజధాని సనా నుంచి ఒక వీడియో సందేశం విడుదల చేశారు. నిమిష త్వరలో భారతదేశానికి తిరిగి వస్తారని అన్నారు. భారత ప్రభుత్వ అధికారులు, యెమెన్ నాయకులతో వరుసగా పది రోజులు పగలు, రాత్రి చర్చించి ఈ గొప్ప విజయాన్ని సాధించానని వెల్లడించారు. ఇందుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీకి, యెమెన్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుయెమెన్‌కు ధన్యవాదాలు: కేఏ పాల్ కేఏ పాల్ నిమిష ప్రియ విడుదలపై తన ఎక్స్ ఖాతాలో ఓ వీడియో పోస్ట్ చేశారు. నిమిష ప్రియకు విధించిన మరణశిక్ష రద్దయిందని ప్రకటించారు. ఈ విజయానికి కారకులైన యెమెన్ నాయకులకు, ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. దేవుని దయవల్ల యెమెన్ రాజధాని సనా జైలు నుంచి నిమిష విడుదలై త్వరలో భారతదేశానికి రాబోతోందని వెల్లడించారు. నిమిషను సురక్షితంగా ఇంటికి తీసుకెళ్లడానికి భారత ప్రభుత్వం దౌత్యవేత్తలను పంపించేందుకు అంగీకరించిందని తెలిపారు. ఆమెను సనా జైలు నుంచి స్వదేశానికి తెచ్చేందుకు భారత ప్రభుత్వం లాజిస్టిక్స్ ఏర్పాట్లు చేసుకోవచ్చని అన్నారు. కాగా, జులై 16న నిమిషకు విధించాల్సిన ఉరిశిక్ష వాయిదా పడిన సంగతి తెలిసిందే. కేరళ గ్రాండ్ ముఫ్తీ షేక్ అబుబకర్ అహ్మద్ అప్పటి నుంచి విదేశాంగ మంత్రిత్వ శాఖ యెమెన్‌లోని స్థానిక అధికారులతో నిరంతర చర్చలు జరుపుతోంది. ఈ సున్నిత విషయంలో ప్రియ కుటుంబానికి చట్టపరమైన సహాయం చేయడానికి ఒక న్యాయవాదిని నియమించిందని ప్రభుత్వ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలియజేశారు. షరియా చట్టం ప్రకారం క్షమాభిక్ష లేదా క్షమాపణ కోసం చేసే ప్రయత్నాలకు సహకరిస్తుందని అన్నారు.

## విద్యార్థులు చదవడం, రాయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ , జూలై 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
పాఠశాలలోని ప్రతి విద్యార్థి చదవడం రాయడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను కలెక్టర్ మంగళవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతీ తరగతి గదిని సందర్శించి, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్న తీరును పరిశీలించారు. ప్రతీ తరగతి గదిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు? ఎవరైనా దీర్ఘకాలికంగా పాఠశాలకు గైర్హాజరు అవుతున్నారా అనే వివరాలను ఆరా తీశారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ప్రతీ విద్యార్థికి సక్రమంగా చదవడం, రాయడం వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తప్పనిసరిగా గ్యాస్ సిలిండర్ పైన తయారు చేయాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్యాస్ సిలిండర్ ఇంకా రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో, ప్రహరీ వెంట మొక్కలు నాటించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. విద్యార్థులకు సరిపడా కంటే ఎక్కువగా అందుబాటులో ఉన్న డెస్క్ లను అవసరం ఉన్న ఇతర పాఠశాలలకు పంపించాలని సూచించారు.

## గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి నూతన రోడ్ల నిర్మాణం చేపట్టండి..



**-పల్లెల అభివృద్దే, దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు అనే మాటలకేవరిమితమా...**

**వేములవాడ , జూలై 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
బోయిన్పల్లి మండల పలు గ్రామాల రోడ్ల పరిస్థితి పూర్తి అధ్వానంగా తయారైంది. అందులో ముఖ్యంగా దేశాయ్ పల్లి నుంచి, రామన్న పేట వరకు, అలాగే బోయిన్ పల్లి నుంచి విలసాగర్, విలాసాగర్ నుంచి గ ర్శకుర్తికి వెళ్లే రహదారి, అలాగే విలాసాగర్ నుంచి, నాగుల మల్యాల మధ్యలో పూర్తి అద్వాన స్థితిలో రోడ్డు తయారయింది. మరి ప్రభుత్వాలేమో గ్రామీణ ప్రాంత రోడ్లపై వేలకోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్పి మాటలకే పరిమితమైతుంది తప్ప ఎక్కడ కూడా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి కేంద్రీకరించడం లేదు. ఆర్భాటంలో బడ్జెట్ సమావేశాలలో గ్రామీణ ప్రాంత రోడ్లపై కోట్ల రూపాయలు,కేటాయిస్తున్నట్టుగా అంకెల గారాడి చూపిస్తున్నారు తప్ప పనులు ఆచరించడంలో, నిర్మాణాలు చేపట్టడంలో పూర్తిగా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి రవాణా ప్రయాణంలో ప్రజలకు అసౌకర్యంగా కలగకుండా సంవత్సరాల తరబడి రోడ్లు అలాగే ఉ ఒడడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు కాబట్టి గ్రామీణ ప్రాంత రోడ్లపై దృష్టి పెట్టి నూతన రోడ్లు నిర్మించాలని పత్రిక ముఖంగా ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురి జల శ్రీధర్ విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్ లో ఘనంగా బోనాల ఉత్సవాలు ఎమ్మెల్యే, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు



**మల్కాజ్గిరి జిల్లా జూలై 22 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:**ఆషాడ మాసం సందర్భంగా అల్వాల్ సర్కిల్లోని పలు దేవాలయాల్లో బోనాల పండుగ వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ పండుగ సందర్భంగా పలుచోట్ల ఫలహారం బండ్లు ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులు పాల్గొన్న ఊరేగింపులు, ప్రత్యేక పూజలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, మహిళా సంఘాలు, భక్తులు, స్థానికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ముఖ్యంగా పలు ఆలయాల్లో ఎమ్మెల్యే స్వయంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే పాల్గొన్న ఆలయాలు 1. మచ్చ బొల్లారం డివిజన్ కౌకుర్ చౌరస్తాలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం. 2. మచ్చ బొల్లారం ఏడుగుడ్లలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయం ఫలహారం బండ్లు, ఊరేగింపులు మహేష్ ఆధ్వర్యంలో శివం బావి, రుక్మిణి ఎన్క్లేవ్ వద్ద ఫలహారం బండి, బొల్లారం వీర శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దినేష్ నాయకత్వంలో వాసవి నగర్ కాలనీ, ఓల్డ్ అల్వాల్ లో ఫలహారం బండి ఊరేగింపు శ్రీ నల్ల పోచమ్మ దేవాలయాలు ఓల్డ్ అల్వాల్, అశోక్ నగర్, వెంకట్రావుపేట, వెంకటాపురం శ్రీ పోచమ్మ దేవాలయం హరిజన బస్తీ, అల్వాల్ పోతురాజుల వీరంగం మహాబోధి స్కూల్ సమీపం, వెంకటాపురం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పర్యటించిన ఆలయాల్లో భక్తులతో కలిసి పూజల్లో పాల్గొన్నారు. బిఆర్ఎస్ నాయకులు: అనిల్ కిషోర్, తోట నరేందర్ రెడ్డి, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, లక్ష్మణ్ యాదవ్, శరణ్ గిరి, సురేష్, రాజేందర్, సందీప్, యాదగిరి గౌడ్, అరుణ్, మహేష్, ప్రశాంత్ రెడ్డి, రేవంత్ రెడ్డి, వినయ్, నిఖిల్ రెడ్డి, అరవింద్, సూరజ్, సుశాంత్, విశాల్ తదితరులు పాల్గొన్నారు. ఆలయాల వద్ద అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించగా, భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో, మేళతాళాలతో ఊరేగింపుల్లో పాల్గొన్నారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నదానం, పలహారాలు పంపిణీ ఈ కార్యక్రమాలు ఆలయ కమిటీలు, యువత, స్థానిక బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో శాంతియుతంగా నిర్వహించడంపై ప్రజలంతా సంతృప్తి వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



**-పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**
**-తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్...**
**-నందాల శ్రీనివాస్...**

**తూప్రాన్ జూలై 22 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీ కి చెందిన గైక్వాడ లక్ష్మి గత సంవత్సరం అనారోగ్యంతో నగరంలోని ఆసుపత్రిలో చికిత్స పొందారు. ఆర్థిక సాయం కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి సహకారంతో మంజూరైన 43,500 రూపాయల చెక్కును తూప్రాన్ తాజా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందా ల శ్రీనివాస్ మంగళవారం నాచారం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్తా తో కలిసి బాధితురాలు లక్ష్మికి చెక్కును అందజేశారు. గతంలో ఉన్న ప్రభుత్వం బాధితులకు అయ్యే ఖర్చు మొత్తం లో 20 మాత్రమే అందించగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం 50 అందజేసి పేదల ప్రభుత్వంగా ముందుకు సాగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ లపై బిఆర్ఎస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా తప్పుడు ఆరోపణలు చేస్తుందని శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగం రాములు, బొల్లు వెంకటేష్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి నగర్‌లో పలహారం బండి ప్రారంభం కాలనీవాసుల నుండి పెద్ద సంఖ్యలో హాజరు..



**మల్కాజ్గిరి జిల్లా జూలై 22 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ లోని వాసవి నగర్ ఓల్డ్ అల్వాల్ కాలనీలో 134 డివిజన్ జనరల్ సెక్రటరీ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పలహారం బండి ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ అర్బన్ జిల్లా సెక్రటరీ చింతల మాణిక్య రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు కార్తిక్ గౌడ్, నాయకులు నవీన్ రెడ్డి, కార్తిక్, నారాయణ, ఆనంద్ తదితరులు హాజరయ్యారు. పలహారం బండిని ప్రారంభించేందుకు వచ్చిన నాయకులు స్థానిక ప్రజలకు అభినందనలు తెలియజేస్తూ, యువత సేవా దృక్పథంతో ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమానికి వాసవి నగర్ కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, అనిల్ కుమార్ మరియు అతని బృందానికి మద్దతు తెలిపారు.

## చెత్తను తీసుకెళ్లండి ఆరోగ్యాన్ని కాపాడండి కథనానికి స్పందించిన అధికారులు...



**నార్సింగి జూలై 22 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో చెత్తను తీసుకెళ్లండి ఆరోగ్యానికి కాపాడండి అనే కథనానికి అధికారులు స్పందించారు, నార్సింగి మండల కేంద్రం నుండి మిర్జాపల్లి వెళ్లే రహదారి పక్కన చెత్త పేరుకుపోవడంతో మన వార్త పత్రికలో చెత్తను తీసుకెళ్లండి ఆరోగ్యానికి కాపాడండి సూచించడంతో ఆ కథనాన్ని "మన వార్త" పత్రికలో ప్రచురించడం జరిగింది, అధికారులు స్పందించి చెత్తను తొలగించారు, ఈ సందర్భంగా ఎంపీడీవో ఆనంద్ మాట్లాడుతూ చెత్తను తొలగించండి ఆరోగ్యాన్ని కాపాడండి అని మన వార్తాపత్రికలో ప్రచురణ కావడం జరిగిందని, విషయం మా దృష్టికి రావడంతో చెత్తను తొలగించడం జరిగిందని ఆయన అన్నారు, వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, చెత్తను ఎక్కడ దొరికితే అక్కడ వేయకూడదని, ఎవరైనా చెత్తను రోడ్డుపై వేస్తే వారికి నోటీసులు ఇచ్చి జరిమానా విధించడం జరుగుతుందని ఎంపీడీవో ఆనంద్ హెచ్చరించారు,

## వెంకటాపురం డివిజన్ లో డ్రైనేజ్ సమస్యపై యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభం..



**మల్కాజ్గిరి జిల్లా జులై 22 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ చిత్తరాయ్ కాలనీలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా డ్రైనేజ్ వ్యవస్థ పూర్తిగా బ్లాక్ అయింది. దీనివల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను గుర్తించిన హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులు తక్షణ చర్యగా యుద్ధ ప్రాతిపదికన పరిష్కార పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ కృష్ణమాచారి, అధికారులు శేఖర్, అనిల్ కిషోర్ గౌడ్, జనార్ధన్, విజయ్ శేఖర్ కాలనీకి చేరుకుని పనులను పర్యవేక్షించారు. వర్షాల వలన బ్లాక్ అయిన మాన్ హుల్స్ , డ్రైనేజ్ లైన్లను శుభ్రపరిచే పనులు ప్రారంభం కాలనీవాసుల విన్నపంతో అధికారుల వేగవంతమైన స్పందననిత్యజీవితంపై ప్రభావం పడకుండా తక్షణ చర్యలు ఈ కార్యక్రమంలో చిత్తరాయ్ కాలనీ వాసులు కూడా పాల్గొని సమస్య పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారు అధికారుల తక్షణ స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు. వర్షాల కురిసే ప్రతి సమయంలో మా కాలనీ డ్రైనేజ్ పై సమస్య తలెత్తుతుంది. ఈసారి అధికారులు స్పందించిన తీరు అభినందనీయం. కానీ దీని కోసం శాశ్వత పరిష్కారం తీసుకోవాలి" అని వాసులు కోరుతున్నారు.

## మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..




**వేములవాడ , జూలై 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణంలోని మంజునాథ ఫంక్షన్ హాల్లో మహిళా బ్యూటీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేకప్ మరియు హెయిర్ పే నిర్వహించిన ఒక్క రోజు సెమినార్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతీ ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్నీ రంగాల్లో రాణించాలని అన్నారు.. తము ఎంచుకున్న రంగాల్లో రాణిస్తూ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన పద్ధతులను అప్ గ్రేడ్ చేసుకుంటూ ముందుకు పోవలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని అన్నారు.. అందులో భాగంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళలు చేయూత ఇస్తుందని పేర్కొన్నారు. చర్యలు ఈ కార్యక్రమంలో చిత్తరాయ్ కాలనీ వాసులు కూడా పాల్గొని సమస్య పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారు అధికారుల తక్షణ స్పందనపై కృతజ్ఞతలు తెలిపారు. వర్షాల కురిసే ప్రతి సమయంలో మా కాలనీ డ్రైనేజ్ పై సమస్య తలెత్తుతుంది. ఈసారి అధికారులు స్పందించిన తీరు అభినందనీయం. కానీ దీని కోసం శాశ్వత పరిష్కారం తీసుకోవాలి" అని వాసులు కోరుతున్నారు.

## జూలై 23న విద్యాసంస్థల(పాఠశాలలు, కళాశాలల) బంద్ ను విజయవంతం చేయండి



**- ఏఐఎస్ఎఫ్ ,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో బంద్ గోడ పత్రిక విడుదల...**
**- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ**
**ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 27( మన వార్త ప్రతినిధి)**
జూలూరుపాడు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ ను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ. (ఏఐవైఎఫ్) జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కే చాంద్ పాషా రాష్ట్ర వ్యాపిత బంద్ కు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని వారు ఆరోపించారు. అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ బంద్ కు ఏఐవైఎఫ్ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొంటారని, అదే విధంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, మేధావులు, విద్యావేత్తలు సహకరించి, పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ , ఏఐవైఎఫ్ నాయకులు పసుపులేటి పవన్,చపలమడుగు హర్ష వర్ధన్, సమందుల సందీప్,జస్వంత్,సూర్య రుషి వరన్ కిరణ్ సాయి కుమార్ తదితరుల పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా నిర్ణయించాలి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 22( మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేలకు తగ్గకుండా నిర్ణయించి అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్- ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేశారు.మంగళవారం నాడు కార్పొరేట్ లో పలు పని ప్రదేశాలలో కాంట్రాక్ట్ కార్మికులు ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులను మోసగించిందని,ప్రస్తుత ప్రభుత్వ వేతనాల పెంపు ప్రకటన కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన సబ్ కమిటీ వేతనాల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఏప్రిల్ నెలలో కనీస వేతనాల సలహా మండలి చేసిన సిఫారసులను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి గెజిట్ నోటిఫికేషన్ చేసి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వంపై, సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే వేతనాల నిర్ణయం ప్రకటన చేయాలని,లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ను ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సంజీవరావు,రమణ, అప్పారావు,బాలాజీ,పద్మ, కృష్ణవేణి,స్వామి,దుర్గా తదితరులు పాల్గొన్నారు.

## 24న పద్మశ్రీమందకృష్ణ మాదిగ రాకను జయప్రదం చేయండి



**-కొత్తగూడెం క్లబ్ లో వికలాంగుల ,వృద్ధులు, వితంతువులు ఆసరా పెన్షన్ దారుల సభ...**
**-పెన్షన్ దారులు అందరూ అత్యధికంగా తరలిరావాలిలి...**
**-వీహెచ్పీఎస్ జిల్లా కార్యదర్శి దామెర్ల సర్వేశ్వరరావు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 22 (మన వార్తా ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారికి పెంచుతానన్న పెన్షన్ విషయమై వృద్ధులు వితంతువులు పెన్షన్ పెంపుకై 24 /07 /2025న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ కొత్తగూడెం వస్తున్న సందర్భంగా, పెన్షన్ పెంపుకై ఎదురు చూస్తున్న అన్ని వర్గాల వారు కొత్తగూడెం క్లబ్ కు తరలిరావాలని వీ హెచ్ పి ఎస్ భద్రాద్రి జిల్లా కార్యదర్శి దామెర్ల సర్వేశ్వరరావు కోరారు" వికలాంగుల సమస్యల కోసం ఎంతో కాలంగా కృష్ణన్న ఎనలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారని, ఆయన పోరాట ఫలితంగానే నేడు వికలాంగులకు అన్ని వర్గాల ప్రజలకు ఆసరా అందుతుందని, అన్ని ఆసరా పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోవాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీని సాధించుకోవాలంటే కృష్ణన్న తలపెట్టిన ఉద్యమానికి ఆసరాదారులందరూ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు

## మల్యాలలో మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు



**మల్యాల, జులై 22(మన వార్త ప్రతినిధి)**

మల్యాల మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు మంగళవారం మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బ్లాక్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు సాగర్ రావు, మధుసూదన్ రావు, మాజీ ఎంపీపీ శ్రీలత, మాజీ సర్పంచులు సుంకే లచ్చన్న, మల్లారెడ్డి, అశోక్, బుచ్చన్న, గంగరాజం, నాయకులు అనిల్ రెడ్డి, దేవరాజం, అజార్, కొంక నరసయ్య, మిట్టపల్లి దశరథం, కాళీకంటి స్వామి, అరుణ్, చిన్న దుర్గయ్య, గుర్రం మల్లేశం గౌడ్, చందు, రియాజ్, చిర్రా రమేష్, కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓనమాలు నేర్పిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజర్ మరువలేని పూర్వ విద్యార్థులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 22(మన వార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం నెల్లిపాక బంజర గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 1986 మరియు 1987 బ్యాచ్ చదువుకొని వివిధ రంగాలలో స్థిరపడి ఉన్న పూర్వ విద్యార్థులు ఓనమాలు నేర్పిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెల్లిపాక బంజర్ పాఠశాలలో ప్రస్తుతం చదువుతున్న పిల్లలకు చదువుల కొరకై అనేక రకాలుగా సహాయపడతాం అంటూ పూర్వ విద్యార్థులు పంపన మధు, కుందూరు శ్రీనివాస్ రెడ్డి , మిట్టకంటి వెంకటరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబిలినేని మురళీకృష్ణ, ఎంపల్ల సిద్ధారెడ్డి, అమరవూరి శారద, చావ రమాకుమారి, తాళ్లూరి సత్యనారాయణ,వీరి ఆధ్వర్యంలో పాఠశాలకు, కంప్యూటర్ మరియు ప్రింటర్ వితరణగా ఇచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ సిబ్బంది హెచ్ఎం శంకర్రావు, వీధుల రాంబాబు, శ్రీనివాసరావు, రవికుమార్, మున్నాలాల్, మంగయ్య, మూర్తి, జ్యోతి, కిరణ్, తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్....



**-యాట పోతూ వట్టుబట్టలను లబ్ధిదారులకు అందజేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలో మంగళవారం రోజు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పర్యటించారు. ఈ పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా పలు భవనాలను , సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. మోటకొండూరు మండలం కదిరేని గూడెం గ్రామంలో శామల నర్సమ్మ , వారి కొడుకు కోడలు లక్ష్మీ అశోక్ ల ఇందిరమ్మ ఇళ్లను గృహ ప్రవేశం చేసి వారికి పట్టు బట్టలు పెట్టి ఇచ్చిన మాట ప్రకారం యాట పోతును బహుమతిగా అంద జేశారు. గృహప్రవేశం చేసి ప్రత్యేక పూజా నిర్వహించారు. ఆ తర్వాత ఇల్లును సందర్శించి వంటగదిలో పాలు పొంగించారు. ఇందిరమ్మ ఇల్లు వచ్చినందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. గత కొన్నిఏళ్లుగా ఇల్లు కట్టుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు రావడంతో చాలా సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్యకు లబ్ధిదారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతికతో రైతుల అభివృద్ధి ఇంచార్జ్ వ్యవసాయ సహాయ సంచాలకులు రాజ్ నారాయణ...



**రామాయంపేట**
**జూలై 22 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

వ్యవసాయ రంగంలో వస్తున్నటువంటి ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకున్నప్పుడే రైతుల యొక్క పెట్టుబడి ఖర్చులు తగ్గి పంటలలో దిగుబడి పెరిగి వారి నికర ఆదాయం పెరిగే అవకాశం ఉందని ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ తెలిపారు, రామయంపేట మండలం శివాయపల్లి గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ బాదే చంద్రం తో కలిసి డ్రోన్ ద్వారా వరి పంటలో నానో యూరియా పిచికారిపై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లాలో ప్రథమంగా ఇఫ్కో సంస్థ సహాయంతో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో అతి తక్కువ ధరలో రైతులకు డ్రోన్ ద్వారా వివిధ రకాల ఎరువులను పురుగుమందులను తెగుళ్ల మందులను పిచికారి చేసే సౌలభ్యాన్ని అందించడం జరిగిందని, ఈ సేవలను రైతులు వినియోగించుకోవాలని ముఖ్యంగా వ్యవసాయ రంగంలోని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైనటువంటి ఈ డ్రోన్ ద్వారా వివిధ రకాల పురుగుమందులను తెగులను పిచికారి చేయడం ద్వారా రైతులకు తక్కువ సమయంలో తక్కువ శ్రమతో నియమిత మోతాదులో పురుగుమందులను వాడి మంచి ఫలితాలను సాధించవచ్చని రైతులు పిచికారీ చేసేటప్పుడు పురుగుమందులు తెగుళ్ళ మందులు వారి శరీర భాగాలపై పడి దీర్ఘ కాలికమైనటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని డ్రోన్ ద్వారా పిచికారి చేసినప్పుడు ఇలాంటి సమస్య ఉండదని, చాలా తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో గల పంటలకు అతి తక్కువ సమయంలో అతి సులభంగా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు, ఈ సందర్భంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మాట్లాడుతూ అతి తక్కువ ధరలో డ్రోన్ సేవలను అందిస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రవీణ్ పిఎసిఎస్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి తో పాటు రైతులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనకు పతనం మొదలైంది...



**-420 హామీలను అమలు చేసే దమ్ములేకనే కేసీఆర్‌పై అక్కసుతో నోరు పారేసుకుంటున్న రేవంత్ రెడ్డి...**
**-స్థానిక సంస్థ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం...**
**-భువనగిరి మాజీ శాసన సభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి పాలనకు పతనం మొదలైందని , కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని భువనగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ సమాజం ఏవ గించుకుంటున్నా సీఎం రేవంత్‌రెడ్డి తీరు మారలేదని మండిపడ్డారు. తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పదేండ్ల పాలనలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. తన చేతకానీ పాలనలో చెప్పుకోవడానికి ఒక్క మంచి పని లేక దిక్కుతోచని సీఎం రేవంత్ రెడ్డి నోటి దురదతో తెలంగాణ ఆత్మగౌరవానికి మచ్చ తెస్తున్నారని మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ప్రవర్తన సీఎం కుర్చీకే తీరని కళంకం..కేసీఆర్‌ను , ఆయన కుటుంబాన్ని తిట్టందే రేవంత్‌కు పూట గడవదు. కేసీఆర్ స్మరణ లేకుండా రేవంత్ రెడ్డికి నిద్ర కూడా పట్టదు. ఆరు గ్యారెంటీలు , 420 హామీలను అమలు చేసే దమ్ము లేకనే కేసీఆర్ పై అక్కసుతో రేవంత్‌రెడ్డి నిత్యం నోరు పారేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రశ్నించే వారిపై బూటకపు కేసులు , అక్రమ నిర్బంధాలు అమలు అమలుచేస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో ఓడిపోతామనే ఎన్నికలు నిర్వహించడం లేదు. ప్రజలకు ఇచ్చిన హామీలైన రూ. 2 లక్షల రుణమాఫీ , వడ్లకు బోనస్ ఏమైంది. రైతులకు బీమా సౌకర్యం కూడా కల్పించడం లేదు. పింఛన్ రూ. 4 వేలకు పెంపు , ఆడబిడ్డలకు స్కూటీలు , మహిళలకు రూ.2,500 హామీలు ఎటుపోయాయన్నారు.రైతులను నట్టేట ముంచింది రేవంత్ ప్రభుత్వం. 18 నెలల కాలంలో 700 రైతులు ఆత్మహత్యలు చేసుకొని మృతిచెందారు. రైతుల ఉసురు రేవంత్ రెడ్డికి తాకుతుంది.వ్యసాయానికి ఎరువులు అందివ్వలేని చేతగాని ప్రభుత్వం. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైంది.కాంగ్రెస్ చేస్తున్న మోసాలను బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలి. వచ్చే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి. పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలను నియోజకవర్గ ప్రజలను భువనగిరి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ ఇంచార్జ్ పైళ్ల శేఖర్ రెడ్డి కోరారు.

## ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ..




**-ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలి...**
**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యాధికారులు , సిబ్బంది అందుబాటు ఉండి మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం రోజు వలిగొండ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మిక తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించారు. ఎంతమంది సిబ్బంది హాజరయ్యారని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్య వసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. శానిటేషన్ సిబ్బంది హాస్పిటల్ ని శుభ్రంగా ఉంచు కోవాలని ఆదేశించారు. ఓపి ని తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన పేషంట్ కు వివిధ పరీక్షల నిమిత్తం ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించి రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ రూములు పరిశీలించారు , అవసర మైన మందులను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వర్షా కాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు తగిన విధంగా అత్య వసర మందులను అందుబాటులో ఉంచుకోవాలని , నిత్యం వైద్యులు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన రేవంత్ సర్కార్....



**-ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలి....**
**-జిల్లా కలెక్టర్లను ఆదేశించిన రాష్ట్ర మంత్రులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి,సంక్షేమ పథకాలు పేద ప్రజలకు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి , పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు , వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులు , కార్యదర్శులు , విభాగాధిపతులతో అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యకార్యదర్శులు నదీమ్ , ఎన్. శ్రీధర్ , దానకిషోర్ , నవీన్‌మిట్టల్ , యోగితారాణా , క్రిస్టినా చొంగ్తూ , కార్యదర్శులు లోకేశ్ కుమార్ , జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ , విపి గౌతమ్ , పిసిసిఎఫ్ సువర్ణ , ఇ.శ్రీధర్ , సృజన , ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం , భూభారతి , వివిధ రెసిడెన్షియల్ స్కూళ్లలో భోజన , మౌలిక వసతుల ఏర్పాటు , వన మహోత్సవంలో మొక్కలు నాటడడం , మహాలక్ష్మి పథకం తదితర అంశాలపై సమీక్ష చేశారు. రాష్ట్ర మంత్రులు వివిధ అంశాల వారీగా జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ లక్ష్యాల మేరకు కలెక్టర్లు , అధికారులు నిర్విరామంగా కృషి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లకు వీటి నిర్వాహణపై పలు సూచనలు చేశారు. పెంచిన డైట్ ఛార్జీలకు అనుగుణంగా నాణ్యమైన భోజన వసతి కల్పించాలని ఆదేశించారు. హాస్టళ్లలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించాలని , వారి నుంచి ఎలాంటి ఫిర్యాదులు రావొద్దని అధికారులకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు , జెడ్పి సీఈవో శోభారాణి , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పీడీ విజయసింగ్ , జిల్లా వైద్యాధికారి మనోహర్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్....



**-మొక్కలు నాటిన ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా మూట కొండూరు మండలంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మూట కొండూరు మండలం కాటేపల్లి గ్రామంలో సిసిరోడ్డు , ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ , కదిరేని గూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశలు , ముత్తిరెడ్డి గూడెం గ్రామంలో బస్టాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన , చాడ గ్రామంలో 9 బీసీ కమ్యూనిటీ హాల్ , స్కూల్ భవనాన్ని , చామాపూర్ గ్రామంలో పాఠశాల ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చేసి పలువురి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ లను లబ్ధిదారులకు అందజేశారు. తెర్యాల గ్రామంలో సిసిరోడ్లు , వాటర్ ప్లాంట్ , పెద్ద బావి , చాకంపల్లి గ్రామ పంచాయతీ , అంగన్వాడీ భవనం , అమ్మానాబోలు గ్రామంలో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అలాగే ఇక్కుర్తి గ్రామంలో సీసీ రోడ్డు , అండర్ డ్రైనేజీ పనులకు , పాఠశాల ప్రహారి గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతినిధులు లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


## పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దాం




**-వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్...**

**హనుమకొండ జులై 22(మనవార్త ప్రతినిధి):**అధికారులందరు సమన్వయంతో పనిచేసి రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌ను విజయవంతం చేద్దామని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపునిచ్చారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో మామూనూర్ పిటిసి వేదికగా త్వరలో జగరబోయే రెండవ రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణపై డ్యూటీ మీట్ పరిశీలన బృందంతో సభ్యులు, కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం మామూనూర్ పిటిసిలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ముందుగా డ్యూటీ మీట్ పరిశీలకులు,పోలీస్ అధికారులతో కలసి పోటీలు నిర్వహిస్తున్న పిటిసిలో విభాగాల వారిగా పోటీలు నిర్వహించే ప్రదేశాలు ఆలాగే పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి పోలీస్ అధికారులు,సిబ్బంది పెద్ద సంఖ్యలో వస్తువుండడంతో వీరికి అవసరమైన మౌలిక సదుపాయల ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన అధికారులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానంగా ఈ పోటీలకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ అతిధ్యం ఇస్తుండడంతో పోటీల నిర్వహణకై డిసిపిలు,ఎసిపిలు స్థాయి అధికారులతో ప్రత్యేక కమిటీలను నియమించడంతో పాటు, వారు నిర్వర్తించాల్సింన కార్యకలపాలపై సంబంధిత కమిటీ ఇంచార్జ్ అధికారుల పాత్రపై పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఈ పోటీలకు సజావుగా నిర్వహించేందుకుగాను చేయాల్సిన ఏర్పాట్లపై న్యాయనిర్ణేతలు,పరిశీలన నిపుణులు పోలీస్ కమిషనర్‌కు పలు సూచనలు చేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండవ అతి పెద్దనగరంమైన వరంగల్ నగరంలో రెండవ డ్యూటీ మీట్ నిర్వహిస్తుండడంతో ఆనందంగా వుందని. ఈ పోటీల నిర్వహణకు నియమించిన కమిటీ సభ్యులు వారికి అప్పగించిన విధులను విజయవంతంగా పూర్తి చేయాలని,ఈ పోటీలకు సంబంధించి ఎలాంటి అనుమానాలు వున్నా తన దృష్టికి తీసుకరావాలని,పోటీలకు వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అధికారులు ముందస్తూ ప్రణాళికతో పనిచేయాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు అంకిత్ కుమార్,షేక్ సలీమా, రాజమహేంద్రనాయక్,పిటిసి ప్రిన్సిపాల్ పూజ,సి.ఐ.డి ఎస్.పి రాంరెడ్డి,కమాండెంట్ రామకృష్ణ, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్,శ్రీనివాస్,ప్రభాకర్ రావుతో పాటు,వరంగల్ పోలీస్ కమిషనరేట్,సిఐడి,రాష్ట్ర సెక్యూరిటీ విభాగంకు చెందిన ఎసిపిలు,ఇన్స్‌స్పెక్టర్లు,ఆర్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గత పాలకుల పాపం కాజీపేటకు శాపం



**-కాజీపేట నుంచి సోమిడి కి రోడ్డు పనుల శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని...**

**కాజిపేట్ మండలం జులై 22(మనవార్త ప్రతినిధి):**గత పాలకుల నిర్లక్షంతో కాజీపేట అభివృద్ధి కుంటు పడింది అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం సోమిడి జంక్షన్ లో రూ. 2 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న కాజీపేట నుంచి సోమిడి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉన్నప్పుడు కాజీపేట కు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేసిన మేము నేడు అధికారంలో వచ్చిన క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని చెప్పారు. రెండు డివిజన్ నడుమ ఉండే ప్రధాన రహదారి కావడంతో ప్రజా రవాణాకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ సహకారంతో కాజీపేట్ నుంచి సోమీడి వరకు రోడ్డు పనులను చేపట్టామని అన్నారు. గతంలో కొంత మేరకు జరిగిన పనులను ఇప్పుడు పూర్తి స్థాయిలో చేపట్టామని తెలిపారు. నగర అభివృద్ధిలో కార్పొరేషన్, కూడా సమన్వయంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. సోమిడి జంక్షన్ అభివృద్ధికి రానున్న రోజుల్లో నిధులు కేటాయించి సుందరికరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి ధర్మకర్తల మండలి సభ్యుడు పాలడుగుల ఆంజనేయులు స్థానిక కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధుల పై రెండు రోజులు శిక్షణ....



**వైద్యులకు మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ లకు దిశా నిర్దేశం చేసిన డిఎంహెచ్ఓ....**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.యం. మనోహర్ అధ్యక్షతన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసర్చ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలోని వైద్యాధికారులకు , మిడ్ లెవల్ హెల్త్ ప్రొవైడర్ లకు నాన్ కమ్యూనికేబుల్ డిసిసేస్ లపై "అసంక్రమిత వ్యాధులు" లపై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం రాయగిరి లోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో జాతీయస్థాయి నిపుణులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో హైపర్ టెన్షన్ రక్తపోటు , డయాబెటిస్ మధు మేహం , నోటి క్యాన్సర్ , వైజేనల్ క్యాన్సర్ , బ్రెస్ట్ క్యాన్సర్ ఐదు రకాల వ్యాధుల గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రధానంగా ఉప్పు ద్వారా వచ్చే హైపర్ టెన్షన్ గురించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉప్పును సాధ్యమైనంత తక్కువగా వాడాలని ఇది ఎక్కువగా వాడుట వలన రక్తపోటు "హైపర్టెన్షన్" అవకాశం ఎక్కువగా ఉన్నని కాబట్టి వ్యాయామాలు చేయడం ద్వారా ఆహారపు అలవాట్ల ద్వారా ఉ ప్పు ను తగ్గించడం సాల్ట్ ఆయిల్స్ , ఆల్కహాల్ కు దూరంగా ఉండుట వలన ఇవి రాకుండా చూసు కోవచ్చని తెలియజేశారు. తగిన మోతాదు ఉప్పుని వాడాలని , అంతకుమించి వాడినచో హైపర్ టెన్షన్ తో హార్ట్ ఎటాక్ , కిడ్నీ డామేజ్ ఇతర ప్రమాదకర వ్యాధులు సంభవిస్తాయని తెలియజేశారు. రోజు తీసుకునే పండ్లు కూరగాయలు ఇతర ఆహార పదార్థాల ద్వారా మన శరీరంకు సరిపోవు సోడియం , పొటాషియం , మెగ్నీషియం కలిగి ఉంటాయని కావున అదనంగా కలుపు కోకూడదని తెలిపారు. ఇలాంటి ప్రమాదకరమైన సోడియం లాంటి ఉప్పు పదార్థం గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సూపర్వైజర్స్ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఇంటింటిని సందర్శించి గ్రామ లలోని ప్రజలందరికీ కౌన్సిలింగ్ ద్వారా గ్రూపు మీటింగుల పెట్టి ఉప్పు ప్రాధాన్యత గురించి తెలియజేస్తూ దాని వలన కలిగే నష్టాల గురించి తెలియపరుస్తూ ఉప్పును తక్కువగా వాడాలని సూచించాలన్నారు. ఒకవేళ ఉప్పు కేవలం ఐ.ఎస్.ఐ గుర్తింపు పొందినటువంటి అయోడిన్ సాల్ట్ మాత్రమే ఉపయోగంచాలని తెలిపారు. మధుమేహం "డయాబెటిస్" వ్యాధి ముఖ్యంగా జీవనశైలి , అధిక బరువు , అలసత్వం , అధిక మోతాదులో మధురాహారం తీసుకోవడం వలన వస్తుంది. దీనికి తగిన డైట్ , వ్యాయామం , రక్తంలో షుగర్ స్థాయి పర్యవేక్షణ అవసరం. ప్రాథమిక దశలో గుర్తిస్తే డయాబెటిస్‌ను నియంత్రించవచ్చు. "నోటి క్యాన్సర్" ప్రధానంగా గుట్కా , పొగాకు , స్మోకింగ్ వాడకం వల్ల వస్తుంది. నోటిలో బొబ్బలు , శిలలుగా గడ్డలు , నొప్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదు. ప్రజలకు అవగాహన కల్పించి పొగాకు ఉత్పత్తులను మాని వేయాలన్న సందేశం ఇవ్వాలన్నారు. "వజైనల్ క్యాన్సర్" ఇది మహిళల్లో అరుదుగా కనిపించే కానీ గమనించదగిన వ్యాధి. దీనికి హ్యూమన్ పాపిలోమా వైరస్ ముఖ్య కారణంగా చెప్ప బడుతుంది. యోనిలో రక్తస్రావం , నొప్పి , విసర్జనలో మార్పులు మొదలైన లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా , ప్రాథమిక దశలోనే గుర్తించి వైద్య సేవలు పొందాలని నిపుణులు సూచించారు. పాప్స్ స్మియర్ , ఇతర స్క్రీనింగ్ పరీక్షలు ద్వారా దీన్ని ముందుగానే గుర్తించవచ్చు. "బ్రెస్ట్ క్యాన్సర్" మహిళల్లో అత్యంత సాధారణమైన క్యాన్సర్ దీనిని గమనించేందుకు స్వీయ పరిక్ష , వైద్య పరీక్షలు , మామోగ్రఫీ వంటి స్క్రీనింగ్ పద్ధతులు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ప్రతి మహిళ నెలకు ఒకసారి తన బ్రెస్ట్‌ను తనిఖీ చేయడం అలవాటుగా చేసు కోవాలని సిఫారసు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓలు డా. శిల్పిని , డా.యశోద , ప్రోగ్రాం ఆఫీసర్లు డా.సాయిశోభ , డా. రామకృష్ణ , డా. వీణ , డా. సుమన్ కళ్యాణ్ , ప్రోగ్రాం ఇంచార్జ్ డా. శ్రావణ్ మురళి , డా. కళ్యాణి , డా. లతిక , డబ్ల్యూహెచ్ఓ డా. సచెందర్ నాథ్ మరియు వైద్యదికారులు పాల్గొన్నారు.

## గోదావరి నదిలో తెలంగాణ నీటి వాటాను కాపాడుకుందాం




**-కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్...**

**హనుమకొండ జులై 22(మనవార్త ప్రతినిధి):**హనుమకొండ జిల్లా లోని యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ సైన్స్ బి ఆర్ స్వి ఆధ్వర్యంలో బనకచర్ల ప్రాజెక్టు,ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి దోపిడీపై విద్యార్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిఆర్ స్వి కేయూ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ మాట్లాడుతూ. కెసిఆర్ సారథ్యంలో నీళ్లు,నిధులు,నియామకాలే ఎజెండాగా తెలంగాణ ఉద్యమం జరిగిందని,రాష్ట్రం సహకారమైన తర్వాత కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ ప్రాంతం పచ్చని మణిహారంగా తయారైందని,ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గోదావరి నది నుండి 200 టీఎంసీలను అక్రమంగా తరలించే కుట్రలు చేస్తున్నారని,ఇంతపెద్ద కుట్ర జరుగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కుట్రలను తిప్పికొట్టకుండా వారి అడుగులకు మడుగులు వత్తుతు కుట్రకోణానికి సహకరిస్తున్నారని అన్నారు,తెలంగాణ విద్యార్థి లోకం ఏకమై గోదావరి నది నుండి బనకచర్ల ప్రాజెక్ట్ పేరుతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దోపిడీ చేసే 200 టీఎంసీల నీళ్లను కాపాడుకోవాలని తెలిపారు. గోదావరి,కృష్ణ నదుల యాజమాన్య బోర్డులు,కేంద్ర జల సంఘం అనుమతుల్లేకుండా అపెక్స్ కౌన్సిల్లో చర్చలు జరగకుండా ప్రాజెక్ట్ నిర్మించారదని నిబంధనలు ఉన్న కానీ,ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇవేవి లెక్కచేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునరుభజన చట్టాన్ని తుంగలో తొక్కుతూ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో తెలంగాణ విద్యార్థి సమాజం మేల్కొని బనకచర్ల ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాడాలని అన్నారు,అంతేకాకుండా ఆనాడు కాళేశ్వరం ప్రాజెక్టుకు నిర్మించొద్దు కేంద్రానికి లేఖ రాసిన చంద్రబాబు,బనకచర్ల పేరుతో తెలంగాణ ప్రాంత నీటిని ఆంధ్రకు తరలించే కుట్ర జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రనికి ఇంత ఎత్తున అన్యాయం జరుగుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పందించకపోవడం సిగ్గుచేటు అని, బనకచర్ల ప్రాజెక్టుతో తెలంగాణ నీటి వాటాను తరలించకపోతే తెలంగాణ ప్రాంతమంతా ప్రమాదంగా మారే అవకాశం ఉందని,సాగునీరు,తాగు నీరు ఇబ్బందులు ఎదురవుతాయని, చంద్రబాబు,రేవంత్ రెడ్డి మధ్య జరిగిన ఒప్పందాన్ని బయట పెట్టాలని,రైతన్నకు నష్టం చేస్తే ఇక్కడ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు,బనకచర్ల ఆపే వరకు తమ పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్స్ అరూరి రంజిత్,గండ్ర కోట రాకేష్ యాదవ్,బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు గొల్లపల్లి వీరస్వామి,రాసురి రాజేష్,మహీ, తదితరులు పాల్గొన్నారు.

## తూముల శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన



**-బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, బ. ౕ వా ఎ ౕ తి శ్రీనివాసరావు...**

**భద్రాద్రికొత్తగూడెం జిల్లా జూలై 22 (మనవార్త ప్రతినిధి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ అన్నకు జన్మదినోత్సవాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బిసి సంక్షేమ సంఘం సమక్షంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు కార్యనిర్వహణ అధ్యక్షులు కురుమళ్ళ శంకర్ అభినందిస్తూ, తుముల శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘాన్ని సమాజాన్ని చైతన్యం చేయటంలో కీలక పాత్ర పోషించారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకే బిసి ముద్దుబిడ్డగా పేరుగాంచారని బీసీ పక్షపాతి గా పాలక ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటాలు చేశారని పేర్కొన్నారు ఈ జన్మ దిన పండగ కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి బ్రమరాంబ సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ మల్లెల నరసింహారావు కార్యక్రమంలో కేటీపీఎస్ బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ కొమురవెల్లి రవీందర్ జిల్లా నాయకులు ఉబ్బనపల్లి కాశి తూముల సదానందం కురుమళ్ళ దుర్గయ్య,వెంకటయ్య కడియాల సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రైతులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు తప్పవు



**-దరఖాస్తుల తిరస్కారానికి సరైన కారణాలు చూపాలి...**
**-ఆగస్టు 15 నాటికి వీలైనన్ని భూ సమస్యలుపరిష్కరించాలి...**
**-ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పేదవాడికి ఏసమస్య రాకూడదు...**
**-జిల్లా కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ....**
**-రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి...**

**హనుమకొండ జులై22(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ ప్రజల ఆలోచనలు,ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రూపుదిద్దుకున్న భూభారతి చట్టం,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి పకడ్బందీగా అమలు చేయాల్సిన బాద్యత జిల్లా కలెక్టర్లదేనని రాష్ట్ర రెవెన్యూ , హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.మంగళవారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో చీఫ్ సెక్రటరీ కార్యాలయం నుంచి మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అద్భుతమైన భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసినప్పుడే దాని ఫలితాలు సామాన్యులకు అందుతాయని అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా రేపటికి 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారని, ఈ సందర్భంగా 97 బస్సు డిపోలు, 321 బస్‌స్టేషన్లలో వేడుకలను నిర్వహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రగతి సాధించాలి.వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా క్షేత్రస్థాయిలో విరివిగా మొక్కలు నాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ,దేవాదాయశాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జి డబ్ల్యు ఎం సి కమిషనర్ చాహత్ బాచ్ పాయ్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను,డీఎంహెచ్వో అప్పయ్య,డీఈఓ వాసంతి,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రగతి చక్రం పురస్కారాలు అందజేసిన ఎంవిఐ వెంకటయ్య




**జహీరాబాద్, జులై 22 (మన వార్త):** విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన ఆర్టీసి ఉద్యోగులకు జహీరాబాద్ మోటర్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రశంసా పత్రాలను అందజేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఆర్టీసి డిపో విధుల్లో ప్రతి నెలా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రగతి చక్రం పురస్కారం కార్యక్రమం నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేస్తారు. 2025 జూన్ నెలలో లక్ష్యం కంటే అత్యధిక శాతం ఆదాయం సాధించి, క్యాష్ అవార్డు సాధించిన యం శామయ్య (కండక్టర్), యం శివకుమార్ (కండక్టర్), యండి ఫయాజ్ (డ్రైవర్) లకు క్యాష్ అవార్డు లో మొదటి బహుమతిగా 8 వందలు, రెండవ బహుమతిగా 6 వందలు, మూడవ బహుమతి 4 వందలు బహుమతి తో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి స్వామి, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, గ్యారేజ్ ఇన్చార్జి తిరుమలేష్, సుపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం ఆగదు....




**-పీఎంపి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డా. కొండ సోమయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 22 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ రాష్ట్ర పిఎంపి ఆర్.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో మంగళవారం రోజు జిల్లా , మండలాల జోన్ల అధ్యక్షులు కార్యదర్శులతో జిల్లా అధ్యక్షులు సోమయ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామీణ వైద్యులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ గ్రామ వైద్యులందరూ ఐకమత్యంతో ఉండి ప్రభుత్వం మనకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు మన పోరాటం ఆగకుండా గ్రామీణ వీధులందరూ ఐక్యమత్యంతో ముందుకు పోవాలని సూచించారు. అదే విధంగా గ్రామీణ వైద్యులు తమ పరిధి నుంచి మాత్రమే వైద్యం చేయాలని గ్రామీణ వైద్యులకు సూచించారు. అయితే గ్రామీణ వైద్యుల జోనల్ల అధ్యక్షుడు సత్య రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని సార్లు విన్నవించుకున్న గ్రామీణ వైద్యుల పట్ల ప్రభుత్వం హామీలు ఇచ్చిన ప్రకారం నెరవేర్చాలని ఆయన కోరారు..ఇప్పటికైనా గ్రామీణ వైద్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉండి గ్రామీణ వైద్యులకు ప్రభుత్వ అండగా నిలవాలని కోరారు. జిల్లా ప్రతినిధులందరరూ మాట్లాడుతూ తమ యొక్క హక్కుల గురించి మాట్లాడుతూ ప్రభుత్వంతో కొట్లాడి మనందరి పక్షాన నిలబడే విధంగా మనందరం కృషి చేయాలని చెప్పి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు నడపరాజు లింగయ్య , జిల్లా గౌరవ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్



**-పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి...**

**గజ్వేల్ జూలై 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
పర్యావరణ పరిరక్షణకు చెట్లు దోహదపడతాయని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ 6 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ అన్నారు మంగళవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ జన్మదినం సందర్భంగా వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని పర్యావరణ పరిరక్షణ కోసం చెట్లు దోహదపడతాయని నేడు నాటిన మొక్కలే రాబోయే కాలంలో చెట్లుగా మారుతాయని, పర్యావరణ పరిరక్షణ మీద ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, ప్రతి ఒక్కరూ వివిధ ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు,కాగా తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున వారికి అభిమానులు ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# దుందిగల్ మున్సిపల్ కార్యాలయం వద్ద స్వీట్ ఫుడ్ ఫెస్టివల్ మరియు హెల్త్ క్యాంప్




**దుందిగల్, జూలై 22,(మన వార్త ప్రతినిధి రాజు)**
దుందిగల్ మున్సిపాలిటీ, మెప్మా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్ మరియు , మల్లారెడ్డి హాస్పిటల్ వారి సహకారంతో కంటి మరియు ఆరోగ్య పరీక్షల ఉచిత హెల్త్ క్యాంప్, స్వయం సహాయక సంఘాల వారు తయారుచేసిన ఎస్ హెచ్ జి ప్రొడక్ట్స్ ని మెప్మా విభాగం వారు నిర్వహించినారు.ఇందులో భాగంగా మల్లారెడ్డి హాస్పిటల్ వారు స్వయం సహాయక మహిళా గ్రూపు సభ్యులకు మరియు మున్సిపల్ సిబ్బందికి, కంటి పరీక్షలు మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు, అదేవిధంగా మహిళ సంఘాలసభ్యులు స్టాల్స్ ఏర్పాటు చేసి,ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో మహిళ సంఘాల వారు తయారు చేసిన జ్యూట్ బ్యాగ్స్, లేడీస్ కావలసిన వస్తువులు, మరియు స్ట్రీట్ వెండర్స్ తయారుచేసిన తినుబండరాల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు చేశారు. మహిళలు ప్రభుత్వ సహకారంతో వ్యాపారాలలో సైతం రాణిస్తూ మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని ప్రభుత్వం మహిళ సంఘాలకు అనేక విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, మెప్మా సి ఓ మంజుల అన్నారు. కావున మహిళలు ఇంటి పనులతోనే కాకుండా ఉద్యోగ, ఉపాధి మార్గాలను ఎంచుకుని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా సి ఓ మంజుల, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సాత్విక్, ఆర్ పిలు, రాణి, మల్లేశ్వరి, అరుణ, నాగమణి, అది లక్ష్మి, మౌలా బి, మెప్మా సంఘాల సభ్యులు, వివిధ శాఖల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రావి నారాయణ రెడ్డి నగర్ గాలిపోచమ్మ బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ...



**కుత్బుల్లాపూర్, జూలై 22,(మన వార్త ప్రతినిధి రాజు)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని 125 గాజులరామారం డివిజన్, రావి నారాయణ రెడ్డి నగర్, గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గాలిపోచమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అర్చకుల పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు స్వీకరించారు.గాలిపోచమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శాలువాతో సత్కారించారు.లిఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగకు నియోజకవర్గంలో అన్ని చోట్ల భారీ ఏర్పాట్లు జరిగాయాని కొనియాడారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.తెలంగాణ ఆషాడ మాస బోనాల పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, నియోజకవర్గంప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సిఎచ్ బుచ్చిరెడ్డి,నర్సింహా, డాన్ శ్రీను, గణపతి రాయుడు, రాజు, రావు రమేష్, శ్రీకాంత్, జి.వి రమేష్, శివ, సి. శంకర్, ఎస్. ఎల్లయ్య, లక్ష్మయ్య,పద్మా, అంజమ్మ, యం.లక్ష్మి మరియు గాలిపోచమ్మ బస్తీవాసులు,తదితరులు పాల్గొన్నారు..

# వాలీబాల్ టోర్నమెంట్ లో విజయం సాధించిన కొడిమ్యాల టీం




**మల్యాల, జులై 22( మన వార్త ప్రతినిధి)**
డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమంలో భాగంగా మల్యాల కేంద్రంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్లో కొడిమ్యాల మండలం నమిలికొండ టీం గెలుపొందినట్లు సీఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ తెలిపారు. 7 జట్లు ఈ టోర్నమెంట్లో పాల్గొనగా కొడిమ్యాల, పెగడపల్లి టీంలు ఫైనల్లో తలపడ్డాయి. దీంట్లో కొడిమ్యాలకు చెందిన నమిలికొండ టీం విజయం సాధించి ట్రోఫీతో పాటు, ప్రైజ్ మనీని సొంతం చేసుకుంది. వీరిలో బెస్ట్ ప్లేయర్ ను జిల్లా స్థాయి పోటీలకు పంపినట్లు సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఫైనల్ లో తలపడిన ఇరుజట్లను ఈ సందర్భంగా అభినందించారు.వాలీబాల్

# పెండింగ్లో ఉన్న రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంకై 24 న డిల్లీకి వెళ్లనున్న సిఎం అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని పొలాస విజ్ఞప్తి



**-బిల్లుల ఆమోధంకై ఏకగ్రీవంగా ఉభయ సభల్లో ఆమోదం తెలిపిన అఖిలపక్షం... -కేంద్రంలో బిల్లుల ఆమోదం కొరకు కూడ సమిష్టిగా అఖిలపక్షం కృషిచేయాలి...**
**-పొలాస నరేందర్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా...**

**వేములవాడ , జూలై 22 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21న ప్రారంభమయ్యాయని,కేంద్రంలో గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టపరంగా ఆమోదం పొందుటకు,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చుటకై ,కేంద్రంపై ఒత్తిడి పెంచేందుకు గాను ఈ నెల24 న సిఎం తో పాటుగా పలువురు మంత్రులు డిల్లీకి వెళ్ళుచున్నట్లుగా, దిన పత్రికల ద్వార తెలియుచుండేనని,అసెంబ్లీ సాక్షిగా సిఎం ఇచ్చిన మాటప్రకారం అఖిలపక్షాన్ని డిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ సిఎం కి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంలో కేంద్ర ప్రభుత్వంకు చెందిన రాష్ట్ర బీజేపీ నేతలు కొందరు బాహాటంగా వ్యతిరేకిస్తునందున,కాంగ్రెస్ ప్రభుత్వం ఒంటరిగా కాకుండా, రాష్ట్ర ఉభయ సభల్లో ఏకగ్రీవంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లులను ఆమోధించినట్లుగా,కేంద్రంలో పెండింగ్లో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లుల ఆమోదంఖై సమిష్టిగా కృషి చేయాలని,అందుకు గాను సిఎం ముందుండి సమన్వయంతో ముందుకెళ్లాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.బీసీ రిజర్వేషన్ బిల్లులను ఉభయసభల్లో అఖిలపక్షం ఏకగ్రీవంగా ఆమోదించి, గవర్నర్ ద్వార కేంద్రానికి పంపిన బిల్లులను రాష్ట్ర బీజేపీ నేతలు కొందరు బాహాటంగా వ్యతిరేకించడం సరైంది కాదని,బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమొదంకై ఎవరు కూడ వ్యతిరేకించవద్దని నరేందర్ విజ్ఞప్తి చేశారు.ఒకవేళ ఎవరన్న అడ్డుపడితో ఇక బీసీ వర్గాలు సహించరని,తెలంగాణ రాష్ట్ర సాధనకై జరిగిన ఉద్యమంలాగ,మరో బీసీ రిజర్వేషన్ల ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుందని నరేందర్ అన్నారు.హైకోర్టు ఈ నెల 25 లోపున స్థానిక ఎన్నికలకు రిజర్వేషన్లు ఖరారు చేసి 90 రోజుల్లో ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన దృష్ట్యా,ఇటీవల కేబినెట్ సమావేశాన్ని ఏర్పాటు చేసి,పంచాయతీ రాజ్ చట్టం 2018 నీ సవరించి ఆర్డినెన్స్ ద్వార గవర్నర్ ఆమోదంతో స్థానిక ఎన్నికలు జరుపుటకు ఒక ప్రక్క నిర్ణయం తీసుకొని గవర్నర్ ఆమొదంకై సిఫారసు చేయడం జరిగిందని,మరో ప్రక్క కేంద ప్రభుత్వ ఆమొదంకై,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఈ నెల 24 సిఎం పలువురు మంత్రులతో డిల్లీ వెళ్ళుటకుగాను ప్రోగ్రాం ఖరారైనట్లు తెలుస్తుందని,స్థానిక ఎన్నికలు ఆర్డినెన్స్ ద్వార జరిపిస్తార,లేక కేంద్ర ప్రభుత్వ ఆమోదంతో జరిపిస్తార తెలియజేయాలని,అలాగే మరో బీసీ బిల్లు విద్య, ఉద్యోగాల రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లు సంగతి ఏమిటని,ఈ బిల్లుకు కూడ ఆర్డినెన్సు తీస్తారా,లేక కేంద్ర ప్రభుత్వ ఆమోదం పొందుతార తెలియజేయాలని, ఏది ఏమైనప్పటికీ తమిళనాడు తరహాలో బీసీ రిజర్వేషన్ బిల్లులు చట్టబద్ధంగా,శాస్త్రీయంగా అమలు జరగాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు.


# ఒకేసారి ఆరుగురికి కాటేసిన వీధి కుక్క భయాందోళనలో గ్రామస్తులు



**-చిన్న శంకరంపేట...**

**జూలై 22 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం సూరారం గ్రామంలో వీధి కుక్కలు స్వైర విహారం చేశాయి ఒకేసారి గ్రామంలో రిషినందన్, రిశ్విత్, భార్గవి, బోండ్ల లింగం, తో పాటు మరో ఇద్దరినీ మొత్తం ఆరుగురికి వీధి కుక్కలు కాటేయడంతో వైద్య చికిత్స కోసం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు, వీధి కుక్కల దాడిలో ఆరుగురికి గాయాలు కావడంతో గ్రామస్తులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు, ఆరుగురిలో ఇద్దరిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు, మరో నలుగురికి మెదక్ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు, వీధి కుక్కలు కాటేయడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యురాలు డాక్టర్ సాయి సింధును సంప్రదించగా మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో మెదక్ తీసుకువచ్చినట్లు వారు తెలిపారు,

## ప్రాణభయం ఉందని మానవహక్కుల కమిషన్ కు ఫిర్యాదు



**–బాధితుడు: గుర్రం సంజీవరెడ్డి ఆవేదన...**

**శంకరపట్నం:జూలై22(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామానికి చెందిన గుర్రం సంజీవరెడ్డి అనే రైతు మంగళవారం మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించారు.గుడాటిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి పెద్ద మల్లారెడ్డి ఆయన కుమారుడు శ్రీధర్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి,తిరుపతి రెడ్డిలతో ప్రాణ భయం ఉందని మానవ హక్కుల కమిషన్ లో ఫిర్యాదు చేశారు.తన స్వంత భూమిని ఆక్రమించుకొని ఇల్లు నిర్మించుకుంటే వద్దనందుకు 4గురు కలిసి నాపై దాడి చేశారాని మూడు నెలలు మంచానికే పరిమితమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వైద్యానికి రూ.5 లక్షల ఖర్చు అయిందని ఫిర్యాదులో వివరించారు.ఈ విషయమై కేశవపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదయిందన్నారు.వ్యవసాయ భూమితో పాటు ఊరిని వదిలిపెట్టి వెళ్లిపోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని లేకుంటే చంపుతామంటూ దూషిస్తున్నట్లు బెదిరించడంతో స్వేచ్ఛగా బతకలేకపోతున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.జేసీబితో పైప్ లైన్ ధ్వంసం చేయడంతో రూ.2లక్షల ఆస్తి నష్టం జరిగిందని పేర్కొన్నారు. భూమి చుట్టూ ఏర్పాటు చేసుకున్న ఫెన్సింగ్ ను ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారని ఈ విషయంపై హుజురాబాద్ రూరల్ సీఐ,కేశవపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు..



**ఇల్లంతకుంట జులై 22 (మన వార్త ప్రతినిధి):** కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు,రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ జన్మదినం సందర్భంగా ఇల్లంతకుంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పల్లె నర్సింహ రెడ్డి అధ్యక్షతన ఇల్లంతకుంట మండల కేంద్రంలోని మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్దం వేణు,ఇల్లంతకుంత మండల ప్యాక్స్ చైర్మన్ రొండ్ల తిరుపతిరెడ్డి,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,కెవిన్ రెడ్డి,ఉడుతల వెంకన్న,బొల్లం వెంకటేశం,మీసరగండ్ల అనిల్ కుమార్,సాదుల్,రమేష్,భాస్కర్,వొల్లాల రవి,కొట్టె వెంకన్న,ఆకుల శ్రీను,తిరుపతిరెడ్డి,అంతగిరి భాస్కర్,అనిల్,కార్తీక్,నవీన్,గౌతమ్, ప్రేమ్,కునబోయిన రఘు,బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట ప్రజలకు త్వరలో మెరుగైన వైద్య సేవలు..



**–50 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ..**

**ఇల్లంతకుంట జులై 22 (మన వార్తా ప్రతినిధి):**
ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో రూ.12 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,బీఆర్ఎస్ పార్టీ పాలనలో ఆస్పత్రి కోసం ఎటువంటి కృషి జరగలేదని,కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఆస్పత్రి నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. కరీంనగర్ జిల్లా కేంద్రం దూరంగా ఉండటంతో ఇల్లంతకుంట మండల ప్రజలు తగిన వైద్య సేవల కోసం ఇబ్బందులు పడుతున్నారని,ఈ ఆస్పత్రి ద్వారా ఆ లోటు తీర్చబడనుందని చెప్పారు.ఆస్పత్రి నిర్మాణానికి రూ.12 కోట్లు,వైద్య పరికరాలు,సదుపాయాల కోసం రూ.5.50 లక్షలు కలిపి మొత్తం రూ.17.50 కోట్లు కేటాయించారని,త్వరలోనే నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని వెల్లడించారు.వచ్చే ఏడాది జూలై నాటికి ఆస్పత్రిని పూర్తిచేసి ప్రజల సేవలోకి తీసుకువస్తామని,రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుతామని తెలిపారు. ఈ ఆస్పత్రికి పూర్తి సహకారం అందించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు మరియు సంబంధిత అధికారులకు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం నర్సక్కపేట,జవహరిపేట గ్రామాల మధ్య నిర్మించిన వంతెనను ఎమ్మెల్యే ప్రారంభించారు.వంతెన ప్రారంభంతో రెండు గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.(ఇప్పటివరకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో పట్టింపులేని అంశంగా మిగిలిపోయిన రేషన్ కార్డుల అంశాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తోందని తెలిపారు).ఇల్లంతకుంట మండలంలోని వివిధ గ్రామాలకు 887 కొత్త రేషన్ కార్డులు మంజూరయ్యాయని, తొలి దశలో 235, రెండో దశలో 652 కార్డులు పంపిణీ చేశామని వివరించారు.అదనంగా 2593 మంది పేర్లు కొత్త కార్డుల్లో చేర్చినట్టు తెలిపారు. ఎవరి పేరు లేకపోయినా ఆందోళన అవసరం లేదని,ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.అంతేకాకుండా,(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి వంట గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారు).ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు,డీఆర్డీవో శేషాద్రి,తహసీల్దార్ ఎంఏ ఫారూక్,ఐకేపీ ఏపీఎం కట్ట వాణిశ్రీ తదితర అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని యువకుడి మృతదేహం లభ్యం



**–బండరాయితో మోది చంపినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడి...**

**–ఆచూకీ తెలిస్తే సమాచారం ఇవ్వండి –తూప్రాన్ సీఐ రంగ కృష్ణ...**

**తూప్రాన్ జులై 22 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** శివంపేట మండలం మగ్దూంపూర్ గ్రామ శివారులోని తూప్రాన్, నర్సాపూర్ వెళ్లే రోడ్డు పక్కన నగ్నంగా ఉన్న యువకుడి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. యువకుడిని మొహంపై బండతో మోది హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమిక విచారణకు వచ్చారు. సంఘటన స్థలాన్ని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ చేరుకొని ఆధారాలు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. మృతుడు 25 నుండి 30 ఏళ్ల వయసు కలిగి ఉంటాడని, ముస్లిం వ్యక్తిగా అనుమానిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఆచూకీ తెలిసినవారు తూప్రాన్ సీఐ 8712657927 లేదా శివంపేట ఎస్సై 8712657930 కి సమాచారం అందించాలని సీఐ కోరారు.

## కొత్తగూడెంలో పవర్ స్టార్ ఫ్యాన్స్ గొడవ థియేటర్లో.. పరమేశ్వర థియేటర్.. బ్యానర్ గురించి గొడవ




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 22. జులై ( మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం లో.. మైత్రి మూవీస్.. పరమేశ్వరి థియేటర్.. లో. థియేటర్ మీద బ్యానర్ కట్టే పర్మిషన్ ఇవ్వట్లేదు మేనేజ్మెంట్. పవర్ స్టార్ ఫ్యాన్స్. గొడవ గొడవ చేస్తున్నారు థియేటర్ మీద కట్టాలని.. పర్మిషన్ ఇవ్వాలంటూ మైత్రి మూవీస్ వాళ్లు.. అతిగా తెలియజేస్తున్నారు.. ఈ జిల్లా మొత్తం ఎక్కడ లేని పర్మిషన్ ని తీసుకువస్తున్నారు మైత్రి మూవీస్ వాళ్లపై కఠిన చే ర్యలు తప్పవు. తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్న పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..24.. హరిహర వీరమల్లు. సినిమా ఉదయం టికెట్లు ఆన్లైన్ లో పెట్టుకొని అమ్ముకున్నారు థియేటర్ మేనేజర్మెంట్ వాళ్లపై చేర్యా. తీసుకోవాలని. థియేటర్లో . పాప్కాన్. కూల్ డ్రింక్స్. సమోసా.అధిక రేట్లతో తీసుకుంటున్నారు.. ఇట్లాంటి థియేటర్లను. థియేటర్ మేనేజ్ మెంట్ వాళ్లపై. అధికారులు పట్టించుకోని ఇట్లాంటి థియేటర్లను పర్మిషన్లు క్యాన్సల్ చేయాలి.. ప్రజలకి ఇబ్బంది పెట్టే థియేటర్లపై లైసెన్సులో క్యాన్సల్ చేయాలి. థియేటర్లు సీల్ చేయాలి. అధికారులను కోరుకుంటున్నా ప్రజలు.. ఇట్లు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్.. మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా యూనియన్ జిల్లా అధ్యక్షుడు దాసరి సాంబశివరావు.. యూనియన్ సభ్యులు..

## ఏదుల అశోక్ కుటుంబ సభ్యులకు అండగా ఆర్థిక సాయం చేసినకాంగ్రెస్ పార్టీ నాయకులు



**తలకొండపల్లి.జులై 21 మన వార్తా ప్రతినిధి.**
గట్టు ఇప్పలపల్లి గ్రామానికి చెందిన యువకుడు ఏదుల అశోక్ నిన్న రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి 3000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణు రెడ్డి 3000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శెట్టి రాజశేఖర్ 2000 రూపాయలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుడు వజ్రం సేటు 50 కేజీల బియ్యం వారికుటుంబాన్నిపరామర్శించి ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మిన్నాల డేవిడ్,మండల మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ ఉప సర్పంచ్ కత్తి హరికిషన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివ కుమార్ గౌడ్,మట్ట అంజయ్య, ఏదుల మచ్చేందర్,సొప్పరి శీను,జక్కుల మల్లేష్,పవన్ వాల్మీకి,బొడ్డేపాండు,సురేష్,ఏదుల శీను,తదితరులు పాల్గొన్నారు.

## తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ కు సన్మానం



**గజ్వేల్ జూలై 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 6 వ వార్డ్ తాజా మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ జన్మదినం సందర్భంగా మంగళవారం వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాయపోల్ మండలం మంతూర్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ భూషణం గౌడ్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవలో ముందు వరుసలో ఉంటూ మంచి కౌన్సిలర్ గా గుర్తింపు తెచ్చుకున్న మాజీ కౌన్సిలర్ బబ్బురి రజిత గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు, అనంతరం బబ్బురి రజిత గౌడ్ మాట్లాడుతూ నామీద అభిమానంతో ప్రత్యక్షంగా పరోక్షంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం




**–స్లాబ్ పైన నీళ్లు నిల్వ ఉండడం,ప్రమాదకరంగా విధ్యుత్ వైర్లు...**

**–సమస్యలను పరిష్కరిచాలని అధికారులకు వైద్య అధికారిని సూచన...**

**వాజేడు జులై 22 మనవార్త**
వాజేడు మండలం పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న శ్రీరాంనగర్ ఏజీఎచ్ఎస్ పాఠశాలలో ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా,ఎటునాగారం డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ క్రాంతి కుమార్ ఆదేశాల యోషిత మాతా శిశు సంచార వైద్యాధికారి,ర్ భి ఎస్ కే డాక్టర్ నవీన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహహించారు.వైద్య శిబిరం నందు పిల్లల ఆరోగ్య స్థితి తెలుసుకొనుటకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయుట జరిగినది.జలుబు దగ్గు జ్వరం మొదలగు వ్యాధుల కోసం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు.వైద్య అధికారిని యోషిత మాట్లాడుతూ వ్యక్తిగత ఆరోగ్యము ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి, తీసుకోవలసిన జాగ్రత్తలు, చేయవలసిన పనుల గురించి వివరించడం జరిగినది.అనంతరం హాస్టల్ పరిసరాలను పరిశీలించగా హాస్టల్ గదులను శుభ్రంగా ఉంచవలనని ఎటువంటి దుర్గంధము దుర్వాసన రాకుండా చూసుకోవాలని తెలియజేశారు.వర్షం వలన డాబా పైన అక్కడక్కడ నీళ్ళు నిలిచి ఉండుట గుర్తించి వాటిలో లార్వా ఉండుట గమనించి వెంటనే నీటిని పారవేయమని ఒక వేళ నీటిని పారవేయలేని పక్షంలో ఆయిల్ బాల్ వేసి ఆ లార్వాలను చంపవలెనని తెలియజేశారు కరెంటు ప్రమాద భరితంగా ఉండటం గుర్తించి పిల్లలకు ఎటువంటి హాని జరగకుండా ఆ వైర్లు లోపల ఉండేలాగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.కార్యక్రమంలో హెఎచ్ఓ వేణుగోపాలకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ అనూష,ఏ ఆన్ఎం రాజ్యలక్ష్మి, విజయ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్య కిట్ లు పంపిణీ




**వాజేడు జులై 22 మనవార్త**
వాజేడు మండలంలోని నాగారం ప్రాథమిక పాఠశాలలో ఓఎఫ్ఐ ఓలం ఫుడ్ ఇంగ్రీడియన్స్, చైల్డ్ ఫండ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చిల్డ్రన్ లేర్నింగ్ విద్యార్థులకు మంగళవారం స్కూల్ బ్యాగులు, పుస్తకాలు, పెన్నులు, డ్రాయింగ్ బుక్స్, వాటర్ బాటిల్ లతో కూడిన స్కూల్ స్టూడెంట్స్ కిట్ లను విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ వెంకటేశ్వర్లు, ముఖ్య అతిదిగా హాజరై ఆయన చేస్తుల మీదుగా విద్యార్థులకు కిట్ లను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల ఏజన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ,ఓ ఎఫ్ ఐ, చైల్డ్ ఫండ్ సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓ ఎఫ్ ఐ సంస్థ ప్రతినిధులు పి ప్రశాంతి, సంధ్య, జి పవన్ గణేష్, డి మణి గోపాల్, చైల్డ్ ఫండ్ ఇండియా భద్రాచలం కో ఫీల్డ్ ఆఫీసర్ ఎన్ బుచ్చిబాబు, బషీర్, సాయి కుమార్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఫెసిలిటేటర్ భావాని తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల ఉన్నత చదువులకు భరోసా కల్పిస్తున్న ఉప్పల వెంకటేష్




**తలకొండపల్లి.జులై 21 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి నియోజకవర్గం లోని మార్చాల గ్రామం లో ఉన్నత చదువుల కోసం ఇమ్మడి ధనుష్ సన్నాఫ్ ఇమ్మడి నారాయణ పదవ తరగతి పూర్తి చేసుకోవడం జరిగింది. ఇంటర్మీడియట్ చదువు కోసం పేదల పెన్నిధి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ ని కలవడం జరిగింది. వెంటనే స్పందించిన ఆయన తమ వంతు సహాయంగా పదివేల రూపాయలను అట్టి కుటుంబ సభ్యులకు అందించారు ఈ సందర్భంగా ధనుష్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఎంతో మంది నిరుపేదలకు సహాయం చేస్తున్న విధాత ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ విద్యతోనే విజయం పేదవారి చదువుకు అండగా నిలచిన ఉప్పల వెంకటేష్ ఈరోజు హైదరాబాదులోని వారి నివాసంలో కలవడం సహాయం అడగగానే వెంటనే స్పందించిన ఆయన ఉన్నత చదువుల కోసం10,000(పదివేల రూపాయలు) ఆర్థికసాయం చేయడం జరిగిందని ఆయనకు ఎప్పుడూ రుణపడి ఉంటామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్చాలా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు నిజాముద్దీన్. నారాయణ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించాలి



**జులై 21 మన వార్తా ప్రతినిధి**
ఎంపీడీవో ఎమ్మార్వో లకు వినతిపత్రం అందించిన సాధన కమిటీ ప్రతినిధులువికలాంగులకు రాబోయో "స్థానిక సంస్థల్లో చత్తీస్ఘడ్, రాజస్థాన్ మరియు తమిళనాడు రాష్ట్రల్లో మాదిరిగా ప్రాతినిద్యం కల్పించెవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని ఎంపీడీవో ఎమ్మార్వో లకు ఈరోజు స్థానిక సంస్థల ప్రాతినిద్య సాధన కమిటీ సంగారెడ్డి ప్రతినిధి బృందం కలిసి వినతిపత్రాన్ని అందజేసింది. ఈ వినతిపత్రంలో గ్రామ పంచాయతీలు,మండల పరిషత్‌లు మరియు జిల్లా పరిషత్‌లలో నామినేటెడ్ సభ్యులుగా వికలాంగులను నియమించాలని విజ్ఞప్తి చేశారు. పాలనా వ్యవస్థలో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా వికలాంగుల అభివృద్ధికి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతాయని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. వికలాంగులు స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం పొందితే, రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలు కోట ప్రకారం పూర్తిస్థాయిలో వికలాంగులకు అందుతాయని,వికలాంగులు ప్రత్యక్షంగా పాలనా వ్యవస్థలో భాగస్వాములుకావడం వల్ల తమ సమస్యలు అధికారులకు స్పష్టంగా తెలియజేయగలని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల నిర్వహణకు సన్నాదం అవుతున్నందున తక్షణమే నిర్ణయం తీసుకుని స్థానిక సంస్థల్లో నామినేటెడ్ ద్వారా వికలాంగులనునియమించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్స్ చేయాలని స్థానిక సంస్థల ప్రాతినిద్య సాధన కమిటీ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కావలి వెంకటయ్య. కల్వకుర్తి నియోజకవర్గం కన్వీనర్ మాచర్ల రవి. నాయకులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ లో అంగన్వాడి మేళా



**-ప్రీస్కూల్ విద్యపై అంగన్వాడి సేవలపై అవగాహన...**
**తూప్రాన్ జులై 22 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మున్సిపాలిటీలో అంగన్వాడి సూపర్వైజర్ శివ కుమారీ ఆధ్వర్యంలో అంగన్వాడి మేళ నిర్వహించారు. మంగళవారం సంత రోజు కావడంతో ప్రీస్కూల్ మెటీరియల్స్ తో స్టాల్స్ ని ఏర్పాటు చేశారు. అంగన్వాడి కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యా పరికరాలతో బోధన చేపడుతున్నట్లు ఆమె తెలిపారు. పరికరాలను ప్రదర్శించి వాటిపై అవగాహన కల్పించారు. అలాగే కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందుతున్న సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ పట్టణంలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## మోతాదుకు మించి ఎరువులను వాడకండి



**-జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...**
**-చిన్న శంకరంపేట...**
**జులై 22(మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మోతాదుకుమించి ఎరువులను వాడి నష్టపోవద్దని జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సూచించారు మంగళవారం మండల పరిధిలోని అంబాజీపేట గ్రామ శివారులో బీహార్ కూలీలు వేస్తున్న వరి నాటును ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేశారు మోతాదుకు మించి ఎరువులను వాడితే పైరుకు చీడపీడలు ఆశించే ప్రమాదం ఉందని హెచ్చరించారు దుక్కిలో తప్పనిసరిగా పొటాష ను వేయాలని సూచించారు వరి పైరుకు ఆశించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు నారు మడిలోనే తుకానికి ప్యూర్ డాన్ గుల్కలు వాడి నాటు వేసే ముందు నారు యొక్క కొనలను చిదిమేస్తే మోగి పురుగు రాకుండా ఉ ంటుందన్నారు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులను సాధించాలన్నారు వ్యవసాయ అధికారులు సూచించిన మందులనే వినియోగించుకోవాలన్నారు ఆయన వెంట ఏడిఏ వినయ్ కుమార్ ఏవోలు లక్ష్మి ప్రవీణ్, యాదగిరి, ప్రవీణ్, టెక్నికల్ ఆఫీసర్ వందన, ఏ ఈ ఓ మధుమిక లు ఉన్నారు

## శీతల పండుగను ఘనంగా నిర్వహించిన గిరిజనులు



**-రామాయంపేట...**
**జులై22(మన వార్త ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని కాట్రియాల తండాలో గిరిజనుల ఆరాధ్య దేవత అయిన శీతల మాత పండుగను భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి నవధాన్యాలు సేకరించి, ఆలయానికి శోభాయాత్రగా తీసుకువెళ్లారు. గిరిజన యువకులు, మహిళలు సంప్రదాయ వేషధారణలో భక్తిగీతాలు ఆలపిస్తూ, నృత్యాలు చేస్తూ పల్లెను చుట్టి శోభా యాత్ర నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆపై శీతల మాత అమ్మవారికి నవధాన్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు. అలాగే, తాండాలోని గోమాతలకు కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. కార్యక్రమంలో బాల్య నాయక్, ఆలయ పూజారి రాజు మహారాజ్, జత్య నాయక్, బాల్య నాయక్, వస్త్రం నాయక్, దుర్గా నాయక్, బాల్యనాయక్, కంలియా నాయక్, సర్దార్ నాయక్, శివ నాయక్, రవి నాయక్, శంకర్ నాయక్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## చలో గన్ పార్క్ కి తరలి వెళ్లిన తెలంగాణ ఉద్యమకారులు..



**జమ్మికుంట, జులై 22( మన వార్త ప్రతినిధి):**
హైదరాబాదులో నిర్వహించే ఛలో గన్ పార్క్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షుడు ఎక్కటి సంజీవరెడ్డి మరియు తెలంగాణ ఉద్యమకారుల విభజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ ల ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, కమలాపూర్ మండలాల నుంచి ఉద్యమకారులు బయలు దేరారు. ముందుగా జమ్మికుంట లోని అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులు తమ సమయాన్ని వృధా చేసుకుని తమ ఆర్థిక విధానాన్ని చిన్నాభిన్నం చేసుకుని ప్రాణాలకు సైతం తెగించి కొట్లాడి తెచ్చుకున్నటువంటి స్వరాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులని విస్మరించడం వారికి తగిన గుర్తింపును ఇవ్వకపోవడం చేసినందున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ఉద్యమకారులని గుర్తించి మేనిఫెస్టోలో పొందుపరిచినటువంటి హామీలను త్వరతగినగా నెరవేర్చాలని ఝూర?ండ్ రాష్ట్రం తరహాలో రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసినటువంటి ఉద్యమకారులందరినీ గుర్తించే ఏదైతే 250 గజాల ఇండ్ల స్థలాన్ని మంజూరు చేసి అదే విధంగా పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వానికి శాంతియుతంగానే తెలియజేయడానికి ఈ యొక్క చర్యగా చలో గన్ పార్క్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉ ద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గం కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు పెద్ది కుమార్, నర్రా భూమిరెడ్డి, గురుకుంట్ల రాజీరూ, మారపల్లి అంజన్న, మహేంద్ర చారి, తాడెం దిలీప్, రేణికుంట్ల రవి, బిజిగిరి శ్రీకాంత్,పూరేళ్ల శ్రీనివాస్ ఆకినపల్లి వెంకటేష్, గురుకుంట్ల సాంబయ్య, గుడికందుల రాజయ్య, రామంచ రామకృష్ణ, రవీంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

## క్యాష్ లెస్ చెల్లింపుల పై మహిళా సంఘాలకు అవగాహన



**తూప్రాన్ జులై 22(మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** మనోహరాబాద్ మండలంలోని మహిళా సమైక్య భవనంలో మహిళలకు మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా అడిషనల్ డి ఆర్ డి ఓ సరస్వతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళా సంఘాలు బ్యాంకు నుండి తీసుకునే రుణాలను ఫోన్ పే, గూగుల్ పే ద్వారా నిర్వహించాలన్నారు. మెదక్ జిల్లాలోని మనోహరాబాద్ మండలంలో పైలట్ ప్రాజెక్టుగా క్యాష్ లెస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు అడిషనల్ డిఆర్డిఓ సరస్వతి పేర్కొన్నారు. ఇకనుండి బ్యాంకులలో నగదు రూపేనా కాకుండా క్యాష్ లెస్ చెల్లింపులు చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో ఏపీఎం పెంట గౌడ్, మండల సమైక్య అధ్యక్షురాలు లత, మరియు కార్యనిర్వాక సభ్యురాళ్ళు సువార్త, రాణి, రమ్య, గంగా, సీసీలు కృష్ణవేణి, విజయలక్ష్మి, శోభారాణి, గ్రామ సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## మొలంగూర్ లో వ్యవసాయ బావి స్టార్టర్,ఫీజులు చోరీ



**శంకరపట్నం:జులై22(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో వ్యవసాయ బావికి ఉన్న విద్యుత్ స్టార్టర్,ఫీజులు చోరీకి గురైనట్లు రైతు నాంపెల్లి రాజేందర్ మంగళవారం తెలిపారు. వాటి విలువ సుమారు రూ. 6వేలు ఉంటుందని వివరించారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

## కల్వకుర్తిలో ఒకేరోజు 5 ఇండ్లలో చోరీతాళం వేసి ఉన్న ఇండ్లు టార్గెట్



**కల్వకుర్తి.జులై 21 మన వార్తా ప్రతినిధి**
నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మున్సిపల్ కేంద్రం గాంధీనగర్ కన్యకాపరమేశ్వరి గుడి వెనకాల రాత్రి ఒకేరోజు 5 ఇండ్లలో దొంగతనం జరగడం కలకలం రేపింది. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునే ఇండ్లలో చోరీజరగడం, ఎప్పుడూ ఆ వీధిలో దొంగతనం జరగలేదని మొదటిసారీ జరిగిందని, రాత్రి అందాజా 2 గంటల ప్రాంతంలో 5ఇండ్ల తాళాలు ఇరగ్గొట్టి ఇండ్లలోకి చొరబడి సుమారు 5తులాల బంగారు, కొంత వెండి, సుమారు లక్ష వరకు నగదు దోచుకెళ్లిన గుర్తు తెలియని దొంగలు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వేలిముద్ర నిపుణులను రప్పించి వేలిముద్రలు సేకరించారు. కాలనీలోని సి.సి. కెమెరాలలో పుటేజీనీ పరిశీలించడంజరిగింది. కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామంటున్న కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున.

## రాజకీయ భిక్ష పెట్టింది కేసీఆర్ కాదా..



**జమ్మికుంట, జులై 22( మన వార్త ప్రతినిధి):**
ఈటల రాజేందర్ కు టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలను నమ్ముకున్న కార్యకర్తల ను కూడా మోసం చేశాడని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ధ్వజమెత్తాడు. మంగళవారం హుజురాబాద్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్ ది కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాదని, కెసిఆర్ పెట్టిన భిక్షతో పదవులు పొంది ఇప్పుడు కేసీఆర్ ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. ఈటలకు రాజకీయ బిక్ష పెట్టి 2 సార్లు మంత్రిగా చేసిన కేసీఆర్ విమర్శించడం అంటే తిన్నింటి వాసాలు లెక్కబెట్టడమే అవుతుందని అన్నారు. దేవుడు లాంటి కేసీఆర్ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్నప్పుడు లేని బీసీల మీద ప్రేమ ఇప్పుడు కొత్తగా ఎలా పుట్టిందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి పార్టీకే వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నెత్తుటి రక్తాన్ని పీల్చి వందల ఎకరాలు కబ్జా చేస్తే దానిని సహించని కెసిఆర్ పార్టీ నుంచి బయటకు వెళ్ళగొట్టింది నిజం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, ఎంపీపీలు రాణిసురేందర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, కన్నూరి సత్యనారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్, రాజేశ్వరరావు తక్కలపల్లి, సంగేమ్ ఐలయ్య, రంజిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్సీరైల్ ఓవర్ బ్రిడ్జి కొరకు నిధులు మంజూరు చేయండి- ఎమ్మెల్యే బండారి



**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జులై 22, మనవార్త.**
జిహెచ్ఎంసి, ఎల్ బి నగర్ ఈస్ట్ జోన్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్, వెంకటరమణ కాలనీ, బ్రహ్మపురి కాలనీ, బాబానగర్ కాలనీ, బాబానగర్ (నాచారం) కాలనీలల్లో సీసీ రోడ్లు, అలాగే మల్లాపూర్ – ఎన్ ఎఫ్ సి రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణపు పనుల కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యే కోరారు. బ్రిడ్జి కొరకు కావాల్సిన నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్ పాల్గొన్నారు.

## విస్తృతంగా వాహన తనిఖీలు



**–గజ్వేల్ సిఐ రవి కుమార్...**

**గజ్వేల్ జూలై 22 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో గజ్వేల్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ ముత్యం రాజు, ఎస్సైలు రఘుపతి ప్రేమ్ దీప్, ఏఎస్ఐలు పోలీస్ సిబ్బందితో కలిసి తూప్రాన్ రోడ్ సంగుపల్లి చౌరస్తా విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గజ్వేల్ సిఐ రవి కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ ఆదేశానుసారం మంగళవారం సాయంత్రం ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారి పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది తరచుగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు గోపాల్ గౌడ్ ఊమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## హత్యకు గురైన యువకుడి గుర్తింపు



**తూప్రాన్ జులై 22 (మన వార్తా ప్రతినిధి ఆంజనేయులు గౌడ్)** శివంపేట మండలం మగ్దూంపూర్ గ్రామ శివారులో హత్యకు గురైన యువకుడిని గుర్తించినట్లు తూప్రాన్ సీఐ రంగ కృష్ణ తెలిపారు. మృతుడు హైదరాబాద్ బోరబండకు చెందిన మహమ్మద్ సబిల్ 21గా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. హత్యకు గల కారణాలను అన్వేషిస్తున్నట్లు తెలిపారు. త్వరలోనే కేసు మిస్టరీని ఛేదిస్తామని సిఐ రంగకృష్ణ పేర్కొన్నారు.

### తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సమావేశం

## పలు అంశాలపై కీలక నిర్ణయాలు




తిరుమల తిరుపతి దేవస్థాన పాలకమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ పాలకమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాలక మండలిలో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు టీటీడీ ఈవో శ్యామలరావు వెల్లడించారు. వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -3 నిర్మాణంపై చర్చించామని, కమిటీ నివేదిక మేరకు ఈ నిర్మాణంపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. సామాన్య భక్తులకు అదనంగా వసతి సదుపాయలు కల్పించాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అలిపిరి వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు ఓ కమిటీని నియమించనున్నట్లు ప్రకటించారు టీటీడీ ఈవో శ్యామలరావు. శిలాతోరణం, చక్రతీర్థం అభివృద్ధి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఆలయాల నిర్మాణ అధ్యాయనానికి ఓ కమిటీ వేయనున్నట్లు వివరించారు. శ్రీవారి సేవను విశ్వవ్యాప్తం చేసే విధంగా కో ఆర్డినేటర్ల నియామకానికి ఆమోదం తెలిపారు. సైబర్ సెక్యూరిటీ ల్యాబ్ ఏర్పాటుకు ఆమోదించారు. కల్యాణకట్టల వద్ద పారిశుద్ధ్యం పెంపునకు, తిరుమలలో పరిపాలన భవనాన్ని నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. పాత భవనాలని తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణాలు చేపట్టాలని ఆమోదించారు. ఒంటిమిట్ట ఆలయంలో త్వరలోనే అన్నదానం ప్రారంభించనున్నారు. రూ. 4.7 కోట్లతో అన్నదానం కోసం నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు టీటీడీ పాలక మండలి సభ్యులు. 320 ఆలయాలకు మైక్ సెట్లు ఇవ్వడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 700 మంది వేద పారాయణదారుల నియామకానికి ఆమోదం తెలిపారు. ఇందుకోసం రూ. 18కోట్ల నిధులు కేటాయించనున్నారు. 600 మంది వేద పారాయణదారులకు నిరుద్యోగ భృతి ఇవ్వడానికి ఆమోదించారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఏపీలోని పలు దేవాలయాల వద్ద భజన మండలాల నిర్మాణానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ ఈవో శ్యామలరావు పేర్కొన్నారు.

## వ్యాధులపట్ల అవగాహన కల్పించేందుకు డ్రైడే



**–మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్...**

**పెబ్బేరు.జూలై22 (మన వార్త ప్రతినిధి)** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మీరజ్ అహ్మద్ సూచించారు. ఈ సందర్భంగా పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో మంగళవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారులు యోగేష్, లీలమ్మ, లావణ్య, జయ శ్రీ, రాములమ్మ, జవాన్ రాజు తదితరులు పాల్గొన్నారు

# హరి హర వీరమల్లు'తో

## పవన్ కళ్యాణ్ మరోసారి తన స్టార్ పవర్




తెలుగునాట తిరుగులేని ఫాలోయింగ్ ఉన్న హీరోలలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఒకరు. ఆయన సినిమా వస్తుందంటే థియేటర్ల దగ్గర పండుగ వాతావరణం నెలకొంటుంది. ఇప్పుడు 'హరి హర వీరమల్లు'తో పవన్ కళ్యాణ్ మరోసారి తన స్టార్ పవర్ చూపిస్తున్నారు. టాలీవుడ్ కు బిగ్గెస్ట్ నైట్ కాబోతోంది. ముఖ్యంగా ఎగ్జిబిటర్లు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యే టైం వస్తోంది. గత కొన్ని వారాలుగా తెలుగు రాష్ట్రాల్లో చాలా థియేటర్లు, మల్టీప్లెక్సుల్లో సెకండ్ షోలు పడటం లేదు. కనీసం ఓ పది మంది ఆడియన్స్ రాలేని పరిస్థితుల్లో గేట్లు వేసేసి ఇంటికి వెళ్లిపోతున్న దాఖలాలు చాలా ఉన్నాయి. అంతో ఇంతో టాక్ వచ్చినవి తప్ప మిగిలినవి సాయంత్రంకే ప్యాకప్ చెప్పేస్తున్నాయి. ఇలాంటి నెగటివ్ ట్రెండ్ లో హరిహర వీరమల్లు పార్ట్ 1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్ ప్రీమియర్లు పడబోతున్నాయి. టికెట్ రేట్లు 600 నుంచి 700 రూపాయల మధ్యలో ఉన్నా సరే ఆన్ లైన్లోనే సోల్డవుట్ అవుతున్నాయి. మెయిన్ సెంటర్స్ లో ఉన్న థియేటర్ల టికెట్లు ఆఫ్ లైన్ లో అభిమాన సంఘాలు గంపగుత్తగా కొంటుండగా మిగిలిన చోట్ల ఫ్యాన్ అసోసియేషన్లు గ్రూపులుగా మారిపోయి యాజమాన్యాల దగ్గర బల్క్ లో కొనేస్తున్నాయి. వాళ్ళు తీసుకోగా మిగిలినవి బుక్ మై షో, డిస్ట్రిక్ట్ యాప్స్ లో పెడుతున్నారు. నిజానికి ఇంత రేట్ అంటే బుకింగ్స్ నెమ్మదిగా ఉంటాయమోననే అంచనాకు భిన్నంగా ట్రెండింగ్ చాలా ఫాస్ట్ గా ఉండటం మంచి పరిణామం. ఏపీ తెలంగాణలో రేపు అర్ధరాత్రి షోలు పూర్తయ్యాక బయటికి వచ్చే జనాలతో, రోడ్లలో కనిపించే సందడి తాలూకు వీడియోలు సోషల్ మీడియాలో హల్చల్ చేయడం ఖాయం. పలువురు థియేటర్ ఓనర్లు, ఎగ్జిబిటర్లు చెబుతున్న దాని ప్రకారం రేపు పార్కింగ్ స్టాండ్లు, క్యాంటీన్లు సర్వం సిద్ధం చేసుకుని ఉంచుతున్నారు. ఎన్నో వారాల తర్వాత రాత్రి షోకు హాలు నిండా జనాన్ని చూసే అవకాశం రావడంతో దానికి తగ్గట్టే సరుకును రెడీ చేసి పెడుతున్నారు. సంక్రాంతికి వస్తున్నాం తర్వాత మళ్ళీ కిటకిటలాడుతున్న సినిమా హాళ్లను చూసి నెలలు దాటింది. మళ్ళీ ఇప్పుడా సందర్భం వచ్చింది. కాకపోతే హరిహర వీరమల్లుకి వచ్చే టాక్ మొదటి వీకెండ్ వసూళ్లను ఏ కోణంలో ప్రభావితం చేస్తుందో చూడాలి. పాజిటివ్ అయితే మాత్రం ఆదివారం దాకా టికెట్ ముక్క దొరకడం కష్టమే. చూద్దాం.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com